ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -37 పేజీలు - 8 వెల - 03/- ఆదివారం 24 మే 2026

## భద్రత, వాణిజ్య,సాంకేతిక రంగాల్లో సహకారం



**అమెరికాకు భారత్ కీలక భాగస్వామి**

**ప్రధాని మోడీతో అమెరికా విదేశాంగ మంత్రి రూబియో చర్చలు**

**న్యూఢిల్లీ,మే 23(రిపబ్లిక్ న్యూస్)** భద్రత, వాణిజ్యం, సాంకేతిక రంగాలలో అమెరికా-భారత్ సహకారాన్ని మరింతగా పెంపొందించే మార్గాలపై ప్రధాని మోదీతో చర్చించినట్లు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో పేర్కొన్నారు. తమ దేశానికి భారత్ ఓ కీలక భాగస్వామి అన్నారు. అమెరికా-భారత్ మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలపడుతున్నాయని.. భారతీయ కంపెనీలు తమ దేశంలో 20 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని తెలిపారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు చేరుకున్న మార్కో రూబియో ప్రధాని మోదీతో సమావేశమయ్యారు. మిగతా2లో...

## దేశంలో పెరుగుతున్న చిన్నారుల అదృశ్యం కేసులు

**చిన్నారుల అంతర్ధానంపై సుప్రీంకోర్టు ఆందోళన**

**కిడ్నాప్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేయండి**

**అన్ని రాష్ట్రాలకు సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశం**



**న్యూఢిల్లీ,మే 23(రిపబ్లిక్ న్యూస్)** దేశవ్యాప్తంగా నానాటికీ పెరిగిపోతున్న చిన్నారుల అదృశ్యం కేసులపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రస్తుతం దేశంలో దాదాపు 47,000 మంది చిన్నారుల ఆచూకీ లభించకుండా పోయిందని, ప్రతి ఏటా ఈ బ్యాక్‌లాగ్ పెరుగుతుండటంపై తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చింది. ఈ వ్యవస్థాగత లోపాలను సరిదిద్దడానికి, అంతర్రాష్ట్ర మానవ అక్రమ మిగతా2లో...



## పవన్‌తో పోలవరం ఎమ్మెల్యే భేటీ

**నియోజకవర్గ అభివృద్ధి తదితరాలపై చర్చ**

**అభివృద్ధి పనులను సకాలంలో పూర్తిచేయాలని సూచన**

**అమరావతి,మే 23(రిపబ్లిక్ న్యూస్)** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శనివారం సమావేశమయ్యారు. పోలవరం ఎమ్మెల్యేగా ఆయన పని తీరుపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. పోలవరం నియోజకవర్గం పరిధికి సంబంధించి మిగతా2లో...

# ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం బాధ్యత

**● ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి ● ఆరోగ్యమే మనకు అసలు సిసలు సంపద ● యోగా, ధ్యానం, ప్రాణాయామం జీవితంలో భాగం కావాలి ● ఆగస్టు 15 నాటికి రాష్ట్రమంతటా సంజీవని**

**● కండ్రిగలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమంలో చంద్రబాబు**

**చిత్తూరు,మే 23(రిపబ్లిక్ న్యూస్)** ఆహారమే ఔషధం, వంటశాలే ఔషధ శాల. ఈ మాట నేను ఎప్పుడూ చెబుతాను. మనం తినే ఆహారమే మనకు తిరుగులేని ఆరోగ్యాన్ని అందిస్తుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. శనివారం చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి మండలం కండ్రిగలో నిర్వహించిన 'సంజీవని' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరించారు. తన వరకు తాను పూర్తి ఆహార నియమాలు పాటిస్తానని, మంచి అలవాట్లు, మంచి ఆహారం, వ్యాయామం, మంచి ఆలోచనల ద్వారా ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. యోగా, ధ్యానం, ప్రాణాయామం వంటివి జీవనశైలిలో మిగతా2లో...





## కర్నాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

**- లారీని ఢీకొన్న క్రూజర్..ఐదుగురు దుర్మరణం**

**బెంగళూరు,మే 23(రిపబ్లిక్ న్యూస్)** కర్ణాటకలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. లాడ్లాపూర్ సమీపంలో చోటుచేసుకున్న ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. వేగంగా వెళ్తున్న క్రూజర్ వాహనం ముందున్న లారీని ఢీకొనడంతో ఈ ప్రమా దం జరిగినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మిగతా2లో...

## ప్రధాని మోడీతో రామ్మోహన్ కుటుంబం భేటీ

**- జీవితాంతం గుర్తుండి పోయే మధుర క్షణం అంటూ పోస్ట్**



**న్యూఢిల్లీమే 23(రిపబ్లిక్ న్యూస్)** కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం కుటుంబంతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి తల్లి ప్రధాన మంత్రికి మొక్కను బహుకరించారు. కుటుంబంతో కలిసి ప్రధాని మోదీని కలవటంపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఎక్స్‌లో ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. ఆ పోస్టులో.. 'ఈ రోజు మా కుటుంబానికి జీవితాంతం గుర్తుండిపోయే ఓ భావోద్వేగ క్షణం. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కుటుంబ సమేతంగా కలిసే అదృష్టం కలగడం ఎంతో ఆనందంగా, గర్వంగా భావిస్తున్నాను'.. ఆయన అసాధారణ వ్యక్తిత్వం, ఆప్యాయత మా కుటుంబంలోని మూడు తరాలను ఒకేలా ఆకట్టుకుంది. మిగతా2లో...

## యాదగిరిగుట్టలో సిఎం పర్యటన

**- వందకోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**- రూ.43.80 కోట్లతో వేదపాఠశాలకు భూమిపూజ**


2లో

## దేశవ్యాప్తంగా భానుడి భగభగలు

**బయటకు రావాలంటే భయపడతున్న జనాలు**




**న్యూఢిల్లీ,మే 23(రిపబ్లిక్ న్యూస్)** దేశంలో భానుడు తన ఉగ్రరూపం చూపిస్తున్నాడు. చాలా ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది గంటల నుంచే ఎండలు భగభగ మండుతున్నాయి. జనం ఇళ్ల నుంచి అడుగు బయటపెట్టాలంటే భయంతో వణికిపోతున్నారు. అత్యవసర పనులు ఉంటే తప్ప ఇళ్లకే పరిమితం అవుతున్నారు. రానున్న వారం రోజులపాటు కూడా తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. రెండు తెలుగు రాష్ట్రాలు సహా వాయవ్య, మధ్య, తూర్పు భారత్‌లోని పలు మైదాన ప్రాంతాల్లో వడగాలులు వీస్తాయని అంచనావేసింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, రాజస్థాన్‌లలోని పలు ప్రాంతాల్లో వడగాలులు వీస్తాయని ఐఎండీ వెల్లడించింది. విదర్భ, ఆంధ్రాలోని తీరప్రాంతం, యానాం, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా, తెలంగాణ, జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లలోనూ మిగతా2లో...

## జగన్ కుటుంబ రాజకీయం అందరికీ తెలిసిందే...

**ఇప్పుడేమో అహింసావాదిలా పోజులు కొడుతున్నాడు**

**వారు ఎన్ని హత్యలు చేశారో రాయలసీమ గడపగడపకూ తెలుసు**

**జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి అనగాని సత్యప్రసాద్**


2లో

## వైఎస్ కుటుంబానిది రక్త చరిత్ర

**● ఫ్యాక్షన్ రాజకీయాలు వారితోనే మొదలు**


**● జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి పయ్యావుల కేశవ్**



**అమరావతిమే 23(రిపబ్లిక్ న్యూస్)** :ఫ్యాక్షన్ రాజకీయాలకు బీజం వేసింది వైఎస్ కుటుంబం అయితే... జగన్ దాన్ని కొనసాగిస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఈ మేరకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పయ్యావులతీవ్రంగా విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. పులివెందులలో మిగతా2లో...

## బీఆర్ఎస్‌కు ఫ్యూచర్ లేదు.. ఫ్యూచర్ సిటీకి తిరుగులేదు

**- హరీష్ వ్యాఖ్యలపై పొంగులేటి కౌంటర్**



**హైదరాబాద్‌మే 23(రిపబ్లిక్ న్యూస్)** బీఆర్ఎస్‌కు ఫ్యూచర్ లేదు.. ఫ్యూచర్ సిటీకి తిరుగులేదు' అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. లాగే మాజీమంత్రి హరీశ్‌రావుపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా నుంచి ఫ్యూచర్ సిటీని ఆపేస్తామంటూ హరీశ్‌రావు ఎలా మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పొంగులేటి పోస్టు పెట్టారు. బీఆర్ఎస్‌లో హరీశ్‌రావు ఫ్యూచర్ ఏంటో ఆయనకే తెలియదు అంటూ కౌంటర్ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీ భూములపై అమెరికాలో ఎవరికైనా ఒప్పందాలు చేసుకున్నారా..? అంటూ నిలదీశారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఒక్క మెట్రోస్టేషన్ కూడా ఎందుకు పూర్తిచేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంమిగతా2లో...

# దేశంలో పెరుగుతున్న చిన్నారుల అదృశ్యం కేసులు

(మొదటి పేజీ తరువాయి)

రవాణా ముఠాల నెట్‌వర్క్‌ను ఛేదించడానికి సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. చిన్నారుల అదృశ్యం కేసులను కేవలం 'మిస్సింగ్' కేసులుగా కాకుండా, అంతర్రాష్ట్ర ముఠాల కిడ్నాప్ కోణంలోనే దర్యాప్తు చేయాలని స్పష్టం చేసింది. పోలీసుల వద్ద ఉన్న క్రిమినల్ ట్రాకింగ్ డేటాబేస్, చైల్డ్ వెల్ఫేర్ అథారిటీల వద్ద ఉన్న 'విశాల్ వాసిల్య' డేటాబేస్ మధ్య సమన్వయం లేకపోవడాన్ని కోర్టు తప్పుపట్టింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఐదు కీలక ఆదేశాలను జారీ చేసింది. దేశంలోని వివిధ సంస్థలు నిర్వహిస్తున్న చిన్నారుల డేటాబేస్‌లన్నింటినీ అనుసంధానం చేయాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖను కోర్టు ఆదేశించింది. దీనివల్ల పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు , జిల్లా బాలల రక్షణ విభాగాలు చైల్డ్ కేర్ హోమ్‌ల మధ్య సమాచారం రియల్ టైమ్‌లో షేర్ అవుతుంది. చాలా జిల్లాల్లో మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశంలోని అన్ని ఒఊ÷జలను తగిన అధికారాలు, మౌలిక సదుపాయాలతో 4 వారాల్లోగా పూర్తిగా అందుబాటులోకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఏదైనా చైల్డ్ మిస్సింగ్ కేసు నమోదైన వెంటనే.. అధికారులు ప్రాథమికంగా దానిని కిడ్నాప్ లేదా అపహరణగా భావించి దర్యాప్తు ప్రారంభించాలి. దీనివల్ల ప్రొసీజర్ ఆలస్యం కాకుండా దర్యాప్తులో సీరియస్‌నెస్ వస్తుందని కోర్టు పేర్కొంది. ఒకవేళ ఆ కేసులో హ్యూమన్ ట్రాఫికింగ్ అనుమానాలు ఉంటే.. నిబంధనల ప్రకారం 4 నెలలు వేచి చూడకుండా వెంటనే కేసును బదిలీ చేయాలని స్పష్టం చేసింది. రక్షించిన లేదా రికవరీ చేసిన చిన్నారులను సాధారణంగా 24 గంటల్లోగా వారి కుటుంబాలకు అప్పగించాలి. స్థానిక పోలీసులు, సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ దర్యాప్తు చేసినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులు ఈ కేసును ఆచూకీ లభించనిది గా పేర్కొంటూ క్లోజర్ రిపోర్ట్ ఇచ్చారు. దీనిపై తండ్రి జి. గణెళిష్ దాఖలు చేసిన పిటిషన్‌ను 2025 మార్చిలో మద్రాస్ హైకోర్టు తిరస్కరించింది. చిన్నారి 2011 లో మిస్ అయింది కావున, 2013 లో వచ్చిన హోం శాఖ యాంటీ-ట్రాఫికింగ్ గైడ్‌లైన్స్ దీనికి వర్తించవని హైకోర్టు పేర్కొంది. ఈ తీర్పును సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. 'చిన్నారి ఆచూకీ లభించనంత కాలం, చైల్డ్ ప్రొటెక్షన్ గైడ్‌లైన్స్, యాంటీ-ట్రాఫికింగ్ ప్రొటోకాల్స్ అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది' అని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసును సుమోటోగా స్వీకరించి, దేశవ్యాప్తంగా ఉన్న మిస్సింగ్ చిన్నారుల సమస్యపై ఈ సమగ్ర ఆదేశాలు జారీ చేసింది. ఇక, ఈ కేసు తదుపరి విచారణ ఆగస్టు కు వాయిదా వేసింది. ఆ సమయంలోగా అన్ని రాష్ట్రాలు, అధికారులు దీనిపై నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

# ప్రజల ఆరోగ్యం ప్రభుత్వం బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్యంగా ఉన్నవాళ్లే అదృష్టవంతులని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా 'సంజీవని' కార్యక్రమం ప్రాముఖ్యతను సిఎం వివరించారు. 'రామ రావణ యుద్ధంలో లక్ష్మణుడి ప్రాణాలు కాపాడేందుకు హనుమంతుడు సంజీవనిని తీసుకొచ్చారు. అదే స్ఫూర్తితో, డిజిటల్ హెల్త్ రికార్డులతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఈ కార్యక్రమానికి 'సంజీవని' అని పేరు పెట్టాం. సంపద కంటే ఆరోగ్యమే గొప్పది. అందుకే ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు అన్నారు' అని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచస్థాయి వైద్య సేవలను ప్రజలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఆగస్టు 15 నాటికి రాష్ట్రమంతటా సంజీవని పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికీ ఒక ఏఐ డాక్టర్ ఉంటారని తెలిపారు. సంజీవని పథకం విస్తరణలో భాగంగా డబ్బు, హోదా, కార్లు ఎన్ని ఉన్నా.. అన్నింటికీ మించింది ఆరోగ్యమేనని గుర్తు చేశారు. సంజీవని పథకం కింద ఇంటి నుంచే 74 రకాల వైద్య పరీక్షలు చేయించుకునే అవకాశముందన్నారు. వ్యాధులు రాకముందే గుర్తించి, నివారించేందుకు ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానంలో ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు తెలిపారు. గత జూలైలో కుప్పంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించి, మార్చి 15 నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని 19.75 లక్షల మంది ఆరోగ్యాన్ని కాపాడేలా చర్యలు తీసుకుంటున్నామని, ఆగస్టు 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాజెక్టును ప్రారంభిస్తామని ప్రకటించారు.

ఈ పథకంలో భాగంగా 42 రకాల వైద్య పరీక్షలను ప్రజల ఇళ్ల వద్దే నిర్వహించి, రిపోర్టులు అందిస్తామన్నారు. డాక్టర్ అపాయింట్ మెంట్, వర్చువల్ కనెక్ట్ ద్వారా వైద్య సలహాలు, వ్యక్తిగత ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ వంటి సేవలు అందిస్తున్నట్లు వివరించారు. త్వరలోనే ఎఐ డాక్టర్ ద్వారా కూడా వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి వ్యక్తికి ఒక ఎఐ డాక్టర్ ఉంటాడని స్పష్టం చేశారు. వైద్య ఖర్చుల భారం నుంచి కుటుంబాలను గట్టెక్కించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్య, వైద్య రంగాలకు ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ఏడాది వైద్యరంగానికి రూ.19,305 కోట్లు కేటాయించామని, 15వ ఆర్థిక సంఘం నుంచి దేశంలోనే అత్యధికంగా రూ.2,601 కోట్ల ఆరోగ్య గ్రాంట్లు సాధించామని గుర్తు చేశారు. సమర్థ నీటి నిర్వహణతో భూగర్భ జలాలను పెంచగలిగామని, దీనికి అన్నమయ్య జిల్లానే నిదర్శనమని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం చర్యలతో అక్కడ భూగర్భ జలాలు 8.5 మీటర్లు పెరిగి, పచ్చదనం పెరిగిందన్నారు. రాష్ట్రమంతా తీవ్ర ఉష్ణోగ్రతలు ఉంటే, అన్నమయ్య జిల్లాలో ఉష్ణోగ్రతలు తగ్గాయని, పిడుగురాళ్లలో 49 డిగ్రీలు నమోదైతే, అన్నమయ్యలో 40 డిగ్రీలే ఉందని నివేదికలను ఉటంకించారు.

సాగునీటి ప్రాజెక్టులపై సంకల్పంతో పనిచేస్తున్నామని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తామో క్యాలెండర్ విడుదల చేశామని చంద్రబాబు తెలిపారు. నీవా పను లు పూర్తి చేసి పూతలపట్టు మీదుగా చిత్తూరు వరకు కృష్ణా నీటిని తెస్తామని, కల్యాణి డ్యాంకు కూడా నీళ్లిస్తామని హామీ ఇచ్చారు. గాలేరు-నగరి, మ్లలెమడు గు, సోమశిల- స్వర్ణముఖి లింక్ కెనాల్ వంటి ప్రాజె క్టుల పూర్తికి గడువులను ప్రకటించారు. ప్రజల భవిష్య త్తుకు భరోసా ఇవ్వడమే తమ లక్ష్యమని, ఆ దిశగా నిరంతరం పనిచే స్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

# యాదగిరిగుట్టలో సిఎం పర్యటన

**యాదగిరిగుట్ట,మే 23(రిపబ్లిక్ న్యూస్)** : యాదగిరిగుట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా రూ.100 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. శనివారం ఉదయం యాదగిరిగుట్టకు చేరుకున్న సీఎం రేవంత్ శ్రీలక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం రూ.43.80 కోట్లతో నిర్మించనున్న వేద పాఠశాలకు రేవంత్ శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతితో కలిసి వేదపాఠశాలకు భూమిపూజ చేశారు. అనంతరం రూ.9.87 కోట్లతో కొండపై స్వామివారి నిత్య కల్యాణ మండపం నిర్మాణానికి, రూ.1.41 కోట్లతో వైకుంఠ ద్వారం నుంచి కొండపైకి వెళ్లే మెట్ల మార్గం పై కప్పు నిర్మాణానికి, రూ.1.35 కోట్లతో నిర్మించనున్న రథశాల వైపు మాడవీధులకు మెట్ల నిర్మాణానికి, రూ.43.12 కోట్లతో డార్మిటరీ హాల్స్, దీక్షాపరుల సదన్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఉదయం ప్రత్యేక హెలికాప్టర్లో యాదగిరిగుట్ట పెద్దగుట్టపైకి చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి.. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కలెక్టర్ అనురాగ్ జయంతి ఘన స్వాగతం పలికారు. సీఎంతో పాటు శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ వేంనరేందర్ రెడ్డి.. యాదాద్రికి చేరుకున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రం యాదగిరిగుట్టపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంప్రదాయ వేదపాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు. కంచి కామకోటి పీఠాధిపది శ్రీశంకర విజయేంద్ర సర్వస్వతి స్వామి సమక్షంలో ఈ క్రతువు జరిగింది. రూ.43.79 కోట్లతో క్షేత్రంలోని పెద్దగుట్ట ఆలయ నగరి లేఅవుట్ వద్ద 15 ఎకరాల విస్తీర్ణంలో వేదపాఠశాల భవనం నిర్మించనున్నారు. వచ్చే రెండేళ్లలో నిర్మాణం పూర్తి చేసి తరగతులు ప్రారంభించనున్నారు. అనంతరం శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారిని సీఎం దర్శించుకున్నారు.

# వైఎస్ కుటుంబానిది రక్త చరిత్ర

(మొదటి పేజీ తరువాయి)

వైఎస్ రాజారెడ్డి అకృత్యాలను వివరించారు. జగన్ అరాచక రాజకీయాలపై యువత ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. జగన్ బాధితుడు కాదని.. నిందితుడంటూ వ్యాఖ్యానించారు. జగన్ బెంగళూరు నుంచి వచ్చినప్పుడల్లా కొత్త వాదన తెస్తారన్నారు. వివేకా హత్య కేసులో ఏం జరిగిందో నిక్కరు వేసుకున్న కుర్రాడు కూడా చెబుతాడని.. అలాంటి వాటిల్లో కూడా జగన్ అసత్యాలు చెబుతున్నారని అంటూ దుయ్యబట్టారు. వైఎస్ కుటుంబంతోనే రాజకీయాలు నేరమయ్యాయని.. రాజకీయాల్లోకి ఫ్యాక్షన్ తెచ్చారని మంత్రి మండిపడ్డారు. 1989లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీమలో ఫ్యాక్షనిజానికి అండగా నిలిచిందని ఆరోపించారు. నాటి ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గంలో పార్నపల్లి అనే గ్రామంలో టీడీపీకి భారీ మెజార్టీ వచ్చిందని.. ఆ గ్రామానికి చెందిన టీడీపీ నేతల ఇళ్లకు డ్రిల్ చేసి డైనమేట్లు పెట్టి పేల్చారని.. ఇదీ రాజారెడ్డి చరిత్ర అని చెప్పుకొచ్చారు. ఓ ఇంటిని డైనమేట్లు పెట్టి పేల్చేసిన ఘటనను ఇప్పటికీ ఎవ్వరూ మరిచిపోలేదన్నారు. తన ప్రత్యర్థుల మీద దాడి చేయించి... అదే సందర్భంలో వేరే చోట ఉన్నట్టు సృష్టించుకోవడం అనేది వైఎస్ కుటుంబంతోనే మొదలైందని అన్నారు.కడప జిల్లాలోని లింగాల మండలంలో ముగ్గురు టాప్ లీడర్లను భయపెట్టి లొంగదీసుకున్నారని పయ్యావుల ఆరోపించారు. ఇలాంటివి పదుల సంఖ్యలో పులివెందులలో జరిగాయన్నారు. రాజారెడ్డి నుంచి మొదలుకుని పులివెందులలో జరిగిన ఘటనలపై పుస్తకం వేస్తామన్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక సీమలో ఫ్యాక్షన్ కంట్రోల్లోకి వచ్చిందన్నారు. వైఎస్ కుటుంబం మొదలు పెట్టిన ఫ్యాక్షన్ రాజకీయాలను కంట్రోల్ చేయడానికి 30 ఏళ్లు పట్టిందని తెలిపారు. రప్పా రప్పా అంటే వారితో ఫొటోలు దిగుతారని.. సొంత పార్టీ కార్యకర్త కారు కింద నలిగిపోయినా పట్టించుకోరని జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ గొడ్డలి అంటే జగన్ మోహన్ రెడ్డి ఉలికిపాటుకు గురవుతున్నారన్నారు. గొడ్డలిపోటును గుండెపోటుగా చూపించగలరని దుయ్యబట్టారు. 'నిజాలను ప్రజలకు చెప్పాలి... అవగాహన కల్పించాలి. అందుకే గొడ్డలి పార్టీ సమాజానికి హానికరం... గొడ్డలి పార్టీ నెవ్వర్ ఎగైన్' అని స్పష్టం చేశారు. ఓ తరానికి ఉపాధి కల్పించేలా చంద్రబాబు అవకాశాలు సృష్టించారని పయ్యావుల కేశవ్ తెలిపారు. జగన్ ఉపాధి అవకాశాలను పోగొడుతున్నారని మండిపడ్డారు.

# జగన్ కుటుంబ రాజకీయం అందరికీ తెలిసిందే...

**అమరావతి,మే 23(రిపబ్లిక్ న్యూస్)** గొడ్డలి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కొత్తగా తాను చాలా అమాయకుణ్ణి, అహింసావాదిని అంటూ మాట్లాడుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ చురకలు వేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ పూర్వీకుల చరిత్ర, ఆయన చరిత్ర ఏంటి అనేది ప్రపంచంలో అందరికీ తెలుసన్నారు. ఎన్ని దారుణాలు చేశారో, ఎన్ని హత్యలు చేశారో రాయలసీమలో ఏ గడపని అడిగినా చెప్తారని అన్నారు. రాజారెడ్డి రాజ్యాంగం గురించి ఎవరిని అడిగినా కథలు కథలుగా చెప్తారని వ్యాఖ్యానించారు. అటువంటి రాజారెడ్డి పోలికలు తనకొచ్చాయని చెప్పుకున్న వ్యక్తి జగన్ అంటూ దుయ్యబట్టారు. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు చేసిన అరాచకాలు కళ్లారా చూశామని మంత్రి అన్నారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అధికారాన్ని అడ్డంపెట్టుకుని.. తన వ్యాపారానికి అడ్డుగా ఉన్న ప్రతి ఒక్కరినీ హతమార్చారని జగన్‌పై మంత్రి ఆరోపణలు గుప్పించారు. పరిటాల రవితో సహా ఎంతోమందిని హత్య చేశారన్నారు. అమరనాథ్ గౌడ్, సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం విషయంలో ఏమైందో అందరికీ తెలుసన్నారు. 'తల్లిని తరిమేశాడు.. చెల్లిని ఆస్తి కోసం తరిమేశాడు.. అతని వ్యక్తిత్వం అలాంటిది' అంటూ వ్యాఖ్యానించారు. బాబాయ్ హత్య కేసుపై సీబీఐ వచ్చి ఎంక్వైరీ చేస్తుంటే.. తన పార్టీ ఎంపీని కాపాడేందుకు సీబీఐ అధికారులపైనే దాడి చేసి తరిమేశారని మండిపడ్డారు. వైఎస్ సునీత ఆవేదన కనిపించటం లేదా అని మంత్రి ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా చేసిన ఐదేళ్లలో బాబాయ్‌ను హత్య చేసిన వ్యక్తిని కనుక్కోలేకపోయారా అని నిలదీశారు. తప్పుదోవ పట్టిద్దామనుకుంటే నమ్మే స్థితిలో ఏపీ ప్రజలు లేరన్నారు. ఇప్పుడు ఆ 11 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని అన్నారు. 'ఈరోజు రాష్ట్రం సుభిక్షంగా ఉంది. పెట్టుబడులు భారీగా వస్తున్నాయి. యువత హ్యాపీగా ఉంది. ఉద్యోగాలు వస్తున్నాయి. అభివృద్ధి, సంక్షేమం జరుగుతోందన్న ఆనందంలో ప్రజలు ఉన్నారు' అని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# భద్రత, వాణిజ్య,సాంకేతిక రంగాల్లో సహకారం

(మొదటి పేజీ తరువాయి)

వైట్‌హౌస్‌ను సందర్శించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తరఫున ఆయన మోదీని ఆహ్వానించారు. సేవాతీర్థ్ లో దాదాపు గంటకు పైగా ప్రధానితో భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భారత్‌కు ముడి చమురు సరఫరా చేయడానికి తమ దేశం సిద్ధంగా ఉందన్నారు. అదే సమయంలో ప్రపంచ ఇంధన మార్కెట్‌ను తన ఆధీనంలోకి తీసుకోవడానికి ఇరాన్ చేస్తున్న ప్రయత్నాలను తాము ఎప్పటికీ అంగీకరించబోమన్నారు. ప్రధాని మోదీకి, ట్రంప్‌నకు మధ్య మంచి స్నేహపూర్వక సంబంధాలు ఉన్నాయని రూబియో అన్నారు. వారిద్దరూ కేవలం తాత్కాలిక ప్రయోజనాల గురించే కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలపైనా దృష్టిపెడతారని పేర్కొన్నారు. ఈ క్రమంలో దేశంలో మండుతున్న ఎండల గురించి మాట్లాడుతూ.. వేడిగా ఉన్నందున తన ప్రసంగాన్ని క్లుప్తంగా ముగించాలనుకుంటున్నానంటూ చమత్కరించారు. అమెరికా విదేశాంగ మంత్రి రూబియోతో భేటీపై ప్రధాని మోదీ స్పందించారు. భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం పురోగతితోపాటు ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతి భద్రతలు తదితర అంశాలపై చర్చలు జరిపామన్నారు. భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య బంధం మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ శ్రేయస్సు కోసం అమెరికాతో కలిసి పని చేస్తామన్నారు. ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతలను పరిష్కరించుకోవడానికి శాంతియుత చర్చలు జరపాలని ఈ సందర్భంగా ప్రధాని సూచించారు.

# పవన్‌తో పోలవరం ఎమ్మెల్యే భేటీ

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ దృష్టికి వచ్చిన విషయాలు, ఆరోపణలపై ఎమ్మెల్యేను పవన్ వివరణ అడిగినట్లు తెలుస్తోంది. తన వ్యక్తిగత విషయాలను కుటుంబ సభ్యులతో కలిసి కూర్చొని చక్కదిద్దుకొనేందుకు కొంత గడువు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరగా.. నాలుగు వారాల్లోగా చక్కదిద్దుకోవాలని పవన్ సూచించినట్లు సమాచారం. పోలవరం నియోజకవర్గంలో పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఇప్పటి వరకు రూ.147 కోట్లు కేటాయించారు. ఆ పనుల పురోగతిపైనా డిప్యూటీ సీఎం సమీక్ష చేశారు. పనుల సకాలంలో వేగంగా పూర్తి చేయకపోవడంపై పవన్ ప్రశ్నించారు. అధికారులను సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేస్తానని, వ్యక్తిగత వ్యవహారాలు చక్కదిద్దుకోవాలని సూచించినట్లు సమాచారం.

# కర్నాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

వివరాలు సేకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... లాడ్లాపూర్ దగ్గర లారీని క్రూజర్ వాహనం ఢీకొట్టడంతో ఐదుగురు మృతిచెందారని పోలీసులు తెలిపారు. ఘటనాస్థలంలోనే ఐదుగురు ప్రాణాలు కోల్పోయారని వెల్లడించారు. మృతులను క్యాష్వార్, హుస్సేన్, అలీ, రసూల్, ఫాతిమాగా గుర్తించారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందినవారని పోలీసులు వెల్లడించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సమీప ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో క్రూజర్ వాహనం పూర్తిగా దెబ్బతింది. ఈ ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఒక్కసారిగా కుటుంబంలోని ఐదుగురు మృతిచెందడంతో బంధువులు, స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు. వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ప్రమాదం జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఇటీవల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఘటన మరోసారి ఆందోళన కలిగిస్తోంది. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతివేగం ప్రాణాంతకమని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# ప్రధాని మోడీతో రామ్మోహన్ కుటుంబం భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల హృదయాల్లో ఆయన ఎందుకు అపారమైన ఆదరణ పొందారో ఆ క్షణంలో మరింత స్పష్టంగా తెలిసింది. ప్రత్యేకంగా.. 'ఏక్ పేడ్ మా కే నామ్' అనే మహత్తర ఆలోచనకు ప్రేరణగా నా తల్లి ప్రధానమంత్రికి మొక్కను బహుకరించడం మా కుటుంబానికి ఎంతో మధురమైన, గర్వకారణమైన క్షణంగా నిలిచిపోతుంది.

ఆయన చూపిన ప్రేమ, ఆప్యాయత, ఆశీస్సులకు మేమెప్పటికీ కృతజ్ఞులమే. మాతో గడిపిన అమూల్యమైన సమయానికి వారికి హృదయపూర్వక ధన్యవాదాలు' అని అన్నారు.

# దేశవ్యాప్తంగా భానుడి భగభగలు

(మొదటి పేజీ తరువాయి)

వడగాలులు వీచే అవకాశముందని తెలిపింది. శుక్రవారం ఉదయం దాదాపు 11 గంటల సమయానికి నమోదైన ఉష్ణోగ్రతల ప్రకారం.. ప్రపంచంలోనే 50 అత్యంత వేడి నగరాలన్నీ భారత్‌లోనే ఉన్నాయి. ఎయిర్‌క్వాలిటీ ఇండెక్స్ ఈ గణాంకాలను వెల్లడించింది. జాబితాలోని సగం నగరాలు ఉత్తరప్రదేశ్‌లోనివే కావడం గమనార్హం. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, బీహార్, తెలంగాణ, హర్యానా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలూ ఇందులో ఉన్నాయి.

# బీఆర్ఎస్‌కు ఫ్యూచర్ లేదు.. ఫ్యూచర్ సిటీకి తిరుగులేదు

(మొదటి పేజీ తరువాయి)

ఏకంగా కొత్త నగరాన్ని నిర్మిస్తోందని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబం ఫాంహౌస్‌లు కట్టుకుందని.. కానీ తాము రాష్ట్ర భవిష్యత్తు కోసం ఫ్యూచర్ సిటీ కడుతున్నామని ఉద్ఘాటించారు. మూసీప్రక్షాళన, లగచర్ల ఇండస్ట్రీస్‌కు బీఆర్ఎస్ నేతలు అడ్డుపడ్డారని ఆగ్రహించారు. యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నాలను కుట్రలతో అడ్డుకున్నారని ÷ర్ అయ్యారు. వచ్చే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశం గర్వించే విధంగా తాము ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు రాజకీయ భవిష్యత్తు ఖతం చేయాలని బీఆర్ఎస్ నేతలే చూస్తున్నారని సెటైర్లు గుప్పించారు.

# బక్రీద్ సెలవు 28కి మార్పు.. ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,మే 23(రిపబ్లిక్ న్యూస్)** తెలుగు రాష్ట్రాల్లో బక్రీద్(ఈద్ అల్-అధా) పండుగ తేదీ మారింది. దుల్ హిజ్జా నెలవంక దర్శనం ఆలస్యం కావడంతో మే 28న బక్రీద్ సెలవు దినంగా ప్రకటిస్తూ ప్రభుత్వాలు ఉత్తర్వులు జారీచేశాయి. దీంతో ఆ రోజున అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సహా విద్యాసంస్థలు, బ్యాంకులకు సెలవు ఉండనుంది. అయితే.. చంద్రుని దర్శనం ఆధారంగా సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లలో మాత్రం ఈ నెల 27న(బుధవారం) ఈ పండుగను జరుపుకోనున్నారు. తొలుత ప్రకటించిన దాని ప్రకారం.. మే 27న ఉండగా, దానిని మే 28 గురువారం నాటికి మారుస్తూ ఇరు తెలుగు రాష్ట్రాలు అధికారిక ఉత్తర్వులు జారీచేశాయి. వాస్తవానికి ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్రమైన పండుగ బక్రీద్.. ఇస్లామిక్ క్యాలెండర్‌లోని చివరి నెల అయిన దుల్-హిజ్జా 10వ రోజు వస్తుంది. ఆ ప్రకారం ముస్లిం పండుగలు చంద్రదర్శనంపై ఆధారపడి ఉంటాయి. అయితే.. ఈసారి దుల్ హిజ్జా నెలవంక దర్శనం ఒకరోజు ఆలస్యం కావడంతో పండుగ తేదీ మారినట్టు మతపెద్దలు ప్రకటించారు.తెలంగాణ వక్ఫ్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మైనారిటీ సంక్షేమ శాఖల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, సిఫార్సులను పరిశీలించిన ప్రభుత్వం పండుగ సెలవును 28కి మార్చింది. మే 28న సాధారణ సెలవు దినంగా ప్రకటిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు శనివారం ఉత్తర్వులు జారీచేశారు. మరోవైపు.. మే 28న సెలవు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు రోజుల క్రితమే ఉత్తర్వులు జారీచేసింది.

# కొత్తూరు ఆలయ అభివృద్ధికి 70 వేలు విరాళం

## ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.



**పాణ్యం ప్రతినిధి. మే 23.ప్రజా రిపబ్లిక్ న్యూస్**
ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 70 వేలు భక్తులు శనివారం విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. ప్యాపిలి మండలం జలదుర్గం గ్రామానికి చెందిన చిన్న జగదీష్ ధర్మపత్ని గీత వారి కుటుంబ సభ్యులు, వారికి శ్రీ స్వామివారి ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా ఆలయమునకు 70 వేలు విరాళంగా ఇచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో స్వామివారికి అభిషేకం, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు శేష వస్త్రములు, పూలమాలతో ఘనంగా సత్కరించి స్వామివారి చిత్ర పటము, ప్రసాదమును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఓర్వకల్లు లో వాటర్ హార్వెస్టింగ్ పనులను పరిశీలించిన అంబుడ్స్‌పర్సన్



**ఓర్వకల్లు ప్రతినిధి, మే 23(రిపబ్లిక్ న్యూస్)**
శనివారం రోజున అంబుర్స్ పర్సన్ సురేంద్ర కుమార్ మండలంలోని ఓర్వకల్లు గ్రామపంచాయతీలో జరుగుతున్నటువంటి రెన్యువేషన్ ఆఫ్ వాటర్ హార్వెస్టింగ్ పాండ్ ఫర్ కమ్యూనిటీ వర్కును విసిట్ చేయడం జరిగింది, శ్రామికులకు అందరికీ వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించడం జరిగింది పని ఏ విధంగా చేయాలి 307ఏ విధంగా పొందాలి అనే విషయం పైన కులం కుశంగా చర్చించడం జరిగినది సార్ విజిట్లో భాగంగా ఇంజనీరింగ్ కన్సల్టెంట్ మరియు టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొనడం జరిగినది

# బేతంచర్ల అర్బన్ లోస్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**బేతంచెర్ల ప్రతినిధి, మే 23(రిపబ్లిక్ న్యూస్)**
బేతంచెర్ల అర్బన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛ సర్వేక్షన్ - స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల్లో భాగంగా మే - 23, 2026 నుండి జూన్-19,2 026 వరకు 4 వారాలు వివిధ దశల కార్యక్రమాలు తో పట్టణము యందు అన్ని ప్రాంతాలలో పూర్తి పరిశుభ్రత ప్రక్రియ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు కమీషనర్ హరిప్రసాద్ ప్రకటన ద్వారా తెలియజేశారు. మే-23 నుండి మే-29 వరకు మూత్ర విసర్జన మరియు రోడ్డు ప్రాంతాల యందు పరిశుభ్రత కార్యక్రమాలు, మే-30 నుండి జూన్-5 వరకు మధ్య మోతాదు కాలువలు మరియు పెద్ద కాలువల యందు పరిశుభ్రత కార్యక్రమాలు, జూబి-6 నుండి జూన్-12 వరకు నివాసపు మరియు వ్యాపార సంస్థలు నుండి పూర్తి చెత్త సేకరణ కార్యక్రమాలు, జూన్-13 నుండి జూన్-19 వరకు చెత్త నిల్వ ప్రాంతాల నుండి పూర్తి చెత్త ఎత్తివేత కార్యక్రమాలు జరుగుటకు ప్రభుత్వం వారు అదేశించియున్నారని కమీషనర్ హరిప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ యందు గల అన్ని ఎన్. జి.ఓ సంస్థలు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, అన్ని రకాల వ్యాపార యజమానులు, ఫ్యాక్టరీ యజమానులు పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

## : ఎస్పీ విక్రాంత్ పాటిల్

### ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశాలు





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 23)**
రహదారి ప్రమాదాల నియంత్రణే ప్రధాన లక్ష్యమని విక్రాంత్ పాటిల్ తెలిపారు. భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల్లో అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు.మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడ్‌తో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదకరమని ప్రజలకు వివరించారు.2026 జనవరి 1 నుంచి మే 22 వరకు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారీగా ఈ-చలాన్లు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు

# ఓటర్ల జాబితా ఖచ్చితత్వానికి ఎస్ఐఆర్ కీలకం

## : ఆర్వో చల్లా ఓబులేసు

### కర్నూలు నియోజకవర్గంలో 58.04 శాతం మ్యాపింగ్ పూర్తి

### జూన్ 15 నుంచి ఇంటింటి సర్వే

### ఫారమ్-6, 7, 8 వినియోగంపై రాజకీయ పార్టీలకు సూచనలు





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 23))**
ఓటర్ల జాబితాను మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా రూపొందించేందుకు భారత ఎన్నికల సంఘం చేపడుతున్న "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" (ఎస్ఐఆర్) కార్యక్రమానికి రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు కోరారు. వెంకటరమణ కాలనీలోని నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

2002 జనవరి 1 నాటి ఓటర్ల జాబితాను ప్రాతిపదికగా తీసుకొని ప్రస్తుత జాబితాను పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గంలో 22-05-2026 నాటికి మొత్తం 2,74,607 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 1,59,375 మంది ఓటర్లకు ఎస్ఐఆర్ మ్యాపింగ్ పూర్తైందని, ఇది 58.04 శాతమని వెల్లడించారు. మిగిలిన 1,15,232 మంది ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ కొనసాగుతోందన్నారు.

జూన్ 15 నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతుందని, బూత్ లెవెల్ అధికారులు ప్రతి ఓటరుకు రెండు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని తెలిపారు. 2002 ఓటర్ల జాబితాలో పేరు ఉన్నవారు తమ వివరాలు నమోదు చేయాలని, పేరు లేనిపక్షంలో కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని సూచించారు.

ఎన్యుమరేషన్ ఫారంతో పాటు పుట్టిన తేదీ, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు, ఈపిక్ నంబర్ ఉంటే వాటిని సమర్పించాలని తెలిపారు. కొత్త కలర్ ఫోటో కూడా ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. బూత్ లెవెల్ అధికారి సంతకం చేసిన ఫారాన్ని రసీదుగా ఓటరుకు అందజేస్తారని చెప్పారు.అర్హులైన కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణలు, డూప్లికేట్ ఎంట్రీల తొలగింపుల కోసం ఫారమ్-6, ఫారమ్-7, ఫారమ్-8లను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ఎన్నికల సంఘం తరపున బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్, డీఎస్ఈల ప్రక్రియ నిర్వహిస్తున్నందున రాజకీయ పార్టీలు బూత్ స్థాయిలో సమన్వయం పెంచాలని కోరారు.

జూలై 21న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల అవుతుందని, అనంతరం ఆగస్టు 20 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తామని తెలిపారు. ఉద్యోగం, ఉపాధి, విద్య కారణంగా ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు తమ కుటుంబ సభ్యుల ద్వారా ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించవచ్చని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో ఆర్.జి.వి. కృష్ణ, అదనపు కమిషనర్, తహశీల్దార్ డి. రవీకుమార్, ఎస్ఈ రమణమూర్తి, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సూపరింటెండెంట్ సుబ్బన్న, డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహిళలపై అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తక్షణమే తీసుకోవాలి

## అనీస పాషా

### డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించాలి



**కర్నూలు ప్రతినిధి, మే 23(రిపబ్లిక్ న్యూస్)**
డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించాలి మహిళలపై జరుగుతున్న అనుచిత వ్యాఖ్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలి,అని అంతర్జాతీయ మానవహక్కుల కమిషన్ రాష్ట్ర చైర్మన్ మరియు ప్రొటెక్షన్ ఆఫ్ లీగల్ & హ్యూమన్ రైట్స్ సౌత్ ఇండియా ప్రెసిడెంట్, మరియు ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర గౌరవ సలహాదారులు అనీస పాష కోరారు.స్త్రీ ని దేవతలు గా కొలిచే సమాజంలో ఈ రోజు మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చెయ్యడం చాలా దుర్మార్గం.మహిళలు హిందువైన, ముస్లిం అయిన ఏ సమాజానికి చెందిన,తను ఒక మాత్రృమూర్తి, అలాంటి మాత్రృమూర్తుల గురించి ఇలా మాట్లాడడానికి నీకు మనసు ఎలా ఒప్పింది అరవ శ్రీధర్,నిన్ను ప్రజలు ఓటు వేసి గెలిపించుకుంది.నువ్వు ప్రజాసమస్యలపై స్పందించి సమస్యలు తీరుస్తావని కానీ ఇలా జల్సాలు చేసుకుంటూ ఎవ్వరినీ ఎలా అనుభవించవచ్చు అనే విషయాల పై చర్చలు జరపడానికి కాదు,అయ్యా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీరు మహిళా సాధికారత గురించి చాలా గొప్పగా మాట్లాడుతారు, మరి ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదు, అతని మీద ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.ఒక ఎమ్మెల్యే స్థానం లో ఉండి నువ్వు మహిళలకు ఇస్తున్నా గౌరవం ఇదేనా? మహిళలను గౌరవించడం రాని నువ్వు, ప్రజాసమస్యల గురించి ఆలోచన లేని నువ్వు రాజకియాలకు అనర్హుడివి, అందుకే నువ్వు వెంటనే నీ పదవికి రాజీనామా చేసి రాజకియ సన్యాసం తీసుకోవాలి, ఎవ్వరైనా సరే ప్రజా సేవ చెయ్యాలనుకుంటే నే రాజకియాలకు రండి, లేదంటే వ్యాపారాలు చేసుకుంటూ బ్రతకండి, అంతే తప్ప పదవులు వచ్చాక మహిళల గురించి ఎలా మాట్లాడిన సహిస్తాం అనుకోవడం చాలా పెద్ద తప్పు, అలాంటి వాళ్ళు ఎంత పెద్దవాళ్ళు అయిన ఏ పదవుల్లో ఉన్న ఒక మహిళా అధ్యక్షురాలిగా నేను సహించను దీని మీద ఎంతదూరం వెళ్ళడానికి అయిన సిద్ధం.గౌరవ పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం అయిన పవన్ కళ్యాణ్ అంటే అందరికీ గౌరవం ఉంది.పార్టీ ప్రతిష్ట మరియు గౌరవం కాపాడడం కోసం ఇలాంటి వాళ్ళను పార్టీ నుంచి బర్తరఫ్ చెసి మహిళ పై మీకున్న గౌరవం చూపిస్తారు అని ఆశిస్తున్నాను.లేదంటే ఈ విషయంలో పెద్ద ఎత్తున నిరసనలు మరియు చర్యలు తప్పవు అరవ శ్రీధర్ మహిళా సమాజం మొత్తానికి క్షమాపణ చెప్పాలి.స్త్రీ అంటే హిందువా ముస్లిం అనేది కాదు అక్కడ అతని ఆలోచన తీరు,స్త్రీ అంటే కేవలం అనుభవించే వస్తువులుగా చూడడం, అతను ప్రత్యేకించి ముస్లిం మహిళా అని చెప్పినందుకు ముస్లిం మహిళలకు క్షమాపణ చెప్పాలి అలాగే మహిళల గురించి అతని ఆలోచన తీరు వలన అతను మొత్తం మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలి.పార్టీ అధినేత గా మీరు ఇంతవరకు అతని మీద ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం వల్ల మహిళ సమాజం ఇప్పుడు మీ పై కూడా అసంతృప్తి గా ఉన్నారు.మన చుట్టూ ఉన్న వాళ్ళు నుంచే మహిళలకు గౌరవం ఇప్పించలేక పోతే మహిళ సాధికారత కోసం మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడుతున్నట్లు ఎందుకు నటించడం.ఈ విషయంపై వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి మహిళా లోకానికి న్యాయం కల్పించడి, లెని పక్షం లో మహిళ సమాజం మరియు మహిళా సంస్థల నుంచి ఎదుర్కొనే పరిణామాలు చాల విపరీతంగా ఉంటాయి.నేను నాతో పాటు మహిళ సంస్థలు అన్నీ ఈ విషయంలో ఎంతదూరం అయిన వెళ్ళడానికి సిద్దం గా ఉన్నాము

# ప్రత్యేక విస్తృత సవరణ పై అప్రమత్తంగా ఉండాలి

## : ఎస్వీ మోహన్ రెడ్డి

### వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ ఏజెంట్లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 23)**
కర్నూలు నగరంలోని శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఎన్నికలకు సంబంధించిన ప్రత్యేక విస్తృత సవరణ పై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు, కర్నూలు నియోజకవర్గ సమన్వయకర్త ఎస్వీ మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధు సూదన్ రెడ్డి బూత్ లెవెల్ ఏజెంట్లకు లు ప్రత్యేక విస్తృత సవరణ విధానం, వారి బాధ్యతలు, ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. నిర్లక్ష్యం వహిస్తే ఓటర్ల జాబితాలో భారీగా మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు.ఇటీవల కొన్ని రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ప్రత్యేక విస్తృత సవరణ ప్రక్రియ కారణంగా లక్షల సంఖ్యలో ఓట్లు తొలగించబడిన ఉదాహరణలను ప్రస్తావిస్తూ, ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్ అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. పార్టీ నాయకత్వం ఇచ్చే సూచనలను కచ్చితంగా పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కర్నూలు నియోజకవర్గ అబ్జర్వర్ చల్లా విఘ్నేశ్వర రెడ్డి, పార్టీ కేంద్ర కార్యాలయ సభ్యులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, బూత్ లెవెల్ ఏజెంట్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కేఎంసీ విద్యార్థుల ఘన విజయం..

## ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ ఫలితాల్లో మెరిసిన ప్రతిభ

### ఇద్దరికి డిస్టింక్షన్.. 135 మందికి ఫస్ట్ క్లాస్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ హర్షం



S.shasheendra
21M102003178
77%



Syed faiza sulthana
21M102003248
75%

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 23)**
విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ విడుదల చేసిన 2021-22 బ్యాచ్ ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ పరీక్షా ఫలితాల్లో కర్నూలు మెడికల్ కాలేజ్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు.మొత్తం 246 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, ఇద్దరు విద్యార్థులు డిస్టింక్షన్ సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచారు. అదేవిధంగా 135 మంది ఫస్ట్ క్లాస్, 78 మంది సెకండ్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించారు.

ఫైనల్ ఇయర్ పరీక్షల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు ఫస్ట్ క్లాస్ సాధించడం, ఇద్దరు డిస్టింక్షన్ పొందడం ఎంతో ఆనందంగా ఉందని కర్నూలు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్, అదనపు డీఎంఈ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల కృషితో పాటు అధ్యాపకుల మార్గదర్శకత్వమే ఈ విజయానికి కారణమని ఆమె పేర్కొన్నారు.

# రాష్ట్రంలో వెంటనే చట్టబద్ధమైన బీసీ కమిషన్ ఏర్పాటు చేయాలి

**బీసీలకు జనాభా ప్రాతిపదికన 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలి**

**ఏఐసీసీ సభ్యులు జె. లక్ష్మీ నరసింహ యాదవ్**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 23)**
డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ని కలిసి రాష్ట్రంలో చట్టబద్ధంగా ఏర్పాటు కావాల్సిన బీసీ కమిషన్‌ను ఇప్పటికీ ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని, వెంటనే కమిషన్ ఏర్పాటు చేయాలని ఏఐసీసీ సభ్యులు, మాజీ డీసీసీ అధ్యక్షులు, పాణ్యం నియోజకవర్గ ఇన్‌చార్జి జె. లక్ష్మీ నరసింహ యాదవ్ కోరారు. బీసీలు విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో అభివృద్ధి చెందాలంటే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు ఉండగా, గత వైసీపీ ప్రభుత్వం వాటిని 24 శాతానికి తగ్గించడంతో అనేక మంది బీసీలు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, జిల్లా పరిషత్ చైర్మన్ పదవులను కోల్పోయారని తెలిపారు. ఇటీవల సుప్రీంకోర్టు కూడా బీసీ కుల గణన నిర్వహించాలని సూచించిన నేపథ్యంలో, జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం బీసీ విద్యార్థులకు సరైన విద్యా అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయకపోవడంతో రిజర్వేషన్లు సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివే బీసీ విద్యార్థుల హాస్టళ్ల పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయని, ప్రభుత్వం తగిన నిధులు కేటాయించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యార్థులకు హాస్టల్ సదుపాయాలు కల్పించారని, ప్రస్తుతం కూడా ప్రైవేట్ భవనాలపై ఆధారపడకుండా సొంత భవనాలతో హాస్టళ్లు నిర్మించాలని ప్రభుత్వానికి కమిషన్ సూచించాలని కోరారు. ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్, ఎంటెక్, బీఫార్మసీ, ఎం ఫార్మసీ పూర్తి చేసిన లక్షలాది మంది బీసీ నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, పరిశ్రమల స్థాపనలో ప్రభుత్వ ప్రోత్సాహం లేదని తెలిపారు. చిన్న, మధ్యతరహా, భారీ పరిశ్రమల కోసం ప్రభుత్వ స్థలాలు కేటాయించి, బ్యాంకుల ద్వారా రుణాలు అందించి బీసీల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ అభివృద్ధి పనులు, రోడ్లు మరియు ఇతర కాంట్రాక్టుల్లో కూడా బీసీలకు 44 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. బీసీలకు మాత్రమే క్రీమీలేయర్ నిబంధన అమలు చేయడం వల్ల అనేక మంది ఐఏఎస్, ఐపీఎస్, గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలకు దూరమవుతున్నారని, క్రీమీలేయర్ విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎంపీ మద్దిలేటి, కాంగ్రెస్ పార్టీ కేకేసీ చైర్మన్ హబీబ్ పఠాన్, జూపాడు బంగ్లా మైనారిటీ అధ్యక్షులు షైక్ షా వలి, మీడుతూరు మండల కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, కొత్తపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మనోహర్, అజయ్, మధు, పవన్, నారాయణ, సాంబ తదితరులు పాల్గొన్నారు.

# మద్దిలేటి స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాటసాని రామభూపాల్ రెడ్డి



**బేతంచర్ల ప్రతినిధి, మే 23(రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల జిల్లా బేతంచర్ల మండలం ఆర్.ఎస్. రంగాపురం సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం "మద్దిలేటి స్వామి" దేవస్థానంలో గడివేముల మండలం తిరుపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సీపీ కార్యకర్త మధు నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి ఆయన ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి, ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాటసాని రామభూపాల్ రెడ్డి కి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గడివేముల మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# డిజిటల్ మహానాడుకు పెదకూరపాడులో సన్నాహక సమావేశం

**ఈ నెల 27, 28 తేదీల్లో ఘనంగా నిర్వహించాలని పిలుపు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 23)**పల్నాడు జిల్లా పెదకూరపాడులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్ ఇంచార్జీల ముఖ్య సమావేశం నిర్వహించారు. పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షుడు షేక్ జానీ సైదా, స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి జోనల్ ఇంచార్జి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాబోయే "డిజిటల్ మహానాడు 2027" కార్యక్రమ నిర్వహణపై క్లస్టర్ ఇంచార్జీలతో విస్తృతంగా చర్చించారు. నియోజకవర్గంలోని ప్రతి క్లస్టర్ పరిధిలో ఈ నెల 27, 28 తేదీల్లో డిజిటల్ మహానాడును ప్రతిష్టాత్మకంగా, భారీ స్థాయిలో నిర్వహించాలని బీటీ నాయుడు పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. డిజిటల్ వేదికల ద్వారా పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ విజయాలు ప్రజలకు చేరేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ఎవరికి భయపడవద్దు

## ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తా మాజీ మంత్రి బుగ్గన



**బేతంచెర్ల ప్రతినిధి, మే23 (రిపబ్లిక్ న్యూస్)**
బేతంచెర్ల: స్థానిక సంస్థల సమరం ఆసన్నమైందని ఎప్పుడైనా ఎన్నికలు రావచ్చుని వాటిని ఎదుర్కోవడానికి ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి ,బుగన రాజేంద్రనాథ్ రెడ్డి, కార్యకర్తలకు సూచించారు. శనివారం బేతంచర్ల పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీూా లు పార్టీ నాయకులు,కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు,కార్యకర్తలు అభిమానులతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు విజయం సాధించడానికి కృషి చేయాలని ఎవరికి భయపడవలసిన పనిలేదని ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. అదేవిధంగా స్థానిక సమరంలో విజయం సాధిస్తే 2029 ఎన్నికల నాటికి మరింతగా పార్టీ బలోపేతం చేస్తూ విజయం సాధించడానికి సులభంగా ఉంటుందని సూచించారు. కావున ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా పనిచేసి విజయానికి తోడ్పాటు అందించడానికి కృషి చేయాలి అన్నారు. పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చే బాధ్యత తనపై ఉందని నేను చూసుకుంటానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, మండల వైసిపి సీనియర్ నాయకులు బుగ్గన చంద్రారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ మూర్తు జావలి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కాజా హుస్సేన్, మద్దిలేటి స్వామి మాజీ చైర్మన్ సిహెచ్ లక్ష్మిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, మండల కన్వీనర్ ర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి, టౌన్ కన్వీనర్ షేక్ పిట్టల జాకీర్ హుస్సేన్, బేతంచెర్ల టౌన్, మండల, దీూాలు కౌన్సిలర్ లు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ ఎంపీటీసీలు, ఆయా కమిటీల అధ్యక్షులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు అండగా

## కర్నూలు 3 టౌన్ సీఐ పి. శేషయ్య

**జనరల్ హాస్పిటల్‌లో పోషకాహార పదార్థాలు, పండ్ల పంపిణీ**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 23)**సమాజ సేవలో భాగంగా కర్నూలు 3 టౌన్ సీఐ పి. శేషయ్య కర్నూలు జనరల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార పదార్థాలు, పండ్లు పంపిణీ చేశారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు. క్షయ వ్యాధి నుంచి త్వరగా కోలుకోవాలంటే సరైన వైద్యం తో పాటు పోషకాహారం కూడా ఎంతో అవసరమని సీఐ శేషయ్య పేర్కొన్నారు. ముఖ్యంగా పేద కుటుంబాలకు చెందిన రోగులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.
ఈ సందర్భంగా రోగులకు పాలు, పండ్లు, ప్రోటీన్ ఆహార పదార్థాలు మరియు ఇతర న్యూట్రిషన్ ఫుడ్ అందజేశారు. రోగులు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు. పోలీసు శాఖ ప్రజల భద్రతకే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటుందని ఆయన తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మరింత అవగాహన కల్పిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ప్రాంగణం పరిశుభ్రంగా, సుందరంగా, ప్రజలకు అనుకూలంగా ఉండాలి

**కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 23)**
కలెక్టరేట్ ప్రాంగణం పరిశుభ్రంగా, సుందరంగా, ప్రజలకు అనుకూలంగా ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పరిపాలనకు ప్రతీకగా నిలిచే కలెక్టరేట్ కార్యాలయం ప్రజల్లో సానుకూల అభిప్రాయం కలిగించే విధంగా ఉండాలని ఆమె పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశుభ్రత, గ్రీనరీ అభివృద్ధి, పార్కింగ్ నిర్వహణ, భవనాల నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న మౌలిక సదుపాయాలు, బ్యూటిఫికేషన్ పనులు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కలెక్టరేట్ పరిసర ప్రాంతాలను ప్రత్యక్షంగా తనిఖీ చేస్తూ సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కలెక్టరేట్‌కు ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు వివిధ పనుల నిమిత్తం వస్తుంటారని, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా కార్యాలయ వాతావరణాన్ని మెరుగుపరచడం ప్రతి శాఖ బాధ్యత అని తెలిపారు. కార్యాలయ ఆవరణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా నిరంతర శుభ్రత చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

కలెక్టరేట్ ఆవరణలో సుందరీకరణ కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించిన కలెక్టర్, ప్రతి విభాగం వద్ద పచ్చదనం పెంపొందించేలా మొక్కలు నాటాలని, పూల మొక్కలు, అలంకార మొక్కలతో ఆహ్లాదకర వాతావరణం సృష్టించాలని చెప్పారు. అన్ని విభాగాల్లో ఒకే విధమైన గ్రీనరీ నమూనా అమలు చేయాలని సూచించారు.

కలెక్టరేట్‌లో వాహనాల పార్కింగ్‌ను క్రమబద్ధీకరించాలని, అధికారులు, ఉద్యోగులు, ప్రజలకు వేర్వేరు పార్కింగ్ సౌకర్యాలు కల్పించి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనధికార పార్కింగ్‌ను పూర్తిగా నియంత్రించాలని ఆదేశించారు.

అదేవిధంగా ప్రజలు వేచి ఉండే ప్రదేశాల్లో తగిన సంఖ్యలో బెంచీలు ఏర్పాటు చేయాలని, తాగునీరు, పారిశుధ్యం, నీడ వంటి ప్రాథమిక సౌకర్యాలను మెరుగుపరచాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలపై మంచి అభిప్రాయం కలిగేలా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

కార్యాలయ భవనాల వద్ద ఉన్న చిన్నచిన్న మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని, పాడైన ప్రాంతాలను సరిచేసి పరిశుభ్రమైన కార్యాలయ వాతావరణాన్ని నెలకొల్పాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాల్లో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.

ఉద్యోగులు కూడా ఆహ్లాదకర వాతావరణంలో పనిచేసేలా కార్యాలయ పరిసరాలను తీర్చిదిద్దాలని, ప్రజా సేవలందించే కేంద్రంగా కలెక్టరేట్ ఆదర్శవంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.

# ప్రజా నాయకుడు సిద్దిపేట ముద్దుబిడ్డ తన్నీరు హరీష్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియపరచిన మన్నె పరిపూర్ణ



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి**
**మే 23 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
ప్రజా నాయకుడు మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గారి జన్మదిన సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆందోల్ నివాసి మన్నే పరిపూర్ణ మాట్లాడుతూ ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తిగా చిన్న పెద్ద తేడా లేకుండా అందర్నీ కలుపుకుపోయే గుణం కలిగిన వ్యక్తిగా రాజకీయంలోనే పరిజ్ఞానం కలిగిన వ్యక్తిగా పేరు మన్నలను పొందిన దిక్సూచిగా నిలిచిన ఆరడుగుల బుల్లెట్ సిద్దిపేట గడ్డమీద జన్మించిన సిద్దిపేట బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు గారికి ఇవే మా జన్మదిన శుభాకాంక్షలు తెలియపరుస్తున్నాము

# రూ.14.67 కోట్లతో 150 పడకల విశ్రాంతి సదన్ నిర్మాణానికి భూమి పూజ

**కర్నూలు సర్వజన ఆసుపత్రి అభివృద్ధే నా ధ్యేయం**

**రాష్ట్రంలో మూడో స్థానంలో ఉన్న ఆసుపత్రిని అగ్రస్థానానికి తీసుకెళ్తాం**

**పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 23)**
కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా పేర్కొన్నారు.కర్నూలు సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో రోగుల సహాయకుల కోసం రూ.14.67 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 150 పడకల విశ్రాంతి సదన్‌కు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ భవనం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సిఎస్ఆర్ నిధులతో నిర్మించబడనుంది.

ఈ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ గుప్తాతో పాటు పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ వంశీ రామమోహన్ బుర్రా, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.శిలాఫలకం ఆవిష్కరణ అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ, కార్పొరేట్ స్థాయి వైద్య సౌకర్యాలు కల్పించి ప్రస్తుతం రాష్ట్రంలో మూడో స్థానంలో ఉన్న ఆసుపత్రిని అగ్రగామిగా నిలబెట్టడమే తమ సంకల్పమని తెలిపారు. రోగులతో పాటు వారి సహాయకులకు కూడా మెరుగైన వసతి అవసరమని గుర్తించి, విశ్రాంతి సదన్ నిర్మాణానికి పవర్ గ్రిడ్ సంస్థను ఒప్పించామని చెప్పారు.అన్ని అనుమతులు పూర్తయిన నేపథ్యంలో నిర్మాణ పనులను పది నెల్లల్లో పూర్తి చేయాలని నేషనల్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ అధికారులను మంత్రి కోరారు. కర్నూలు ఆసుపత్రిలో నిపుణులైన వైద్యులు, ఆధునిక సౌకర్యాలు ఉండటంతో ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో రోగులు వస్తున్నారని తెలిపారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితో క్యాన్సర్ ఆసుపత్రి సమర్థవంతంగా పనిచేస్తోందని, ప్రస్తుతం నిర్దేశిత సామర్థ్యాన్ని మించి రోగులు వైద్యం పొందుతున్నారని మంత్రి వివరించారు.

ఆసుపత్రి అభివృద్ధికి మరిన్ని సిఎస్ఆర్ నిధులు అందించాలని పవర్ గ్రిడ్ సంస్థను కోరుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే విశ్రాంతి సదన్ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని, అక్కడ నివసించే వారు కూడా బాధ్యతగా వ్యవహరించేలా అవగాహన కల్పించాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లును ఆదేశించారు.ఈ సందర్భంగా పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీఎండీ వంశీ రామమోహన్ బుర్రా మాట్లాడుతూ, తమ సంస్థ ఇప్పటివరకు ఆంధ్రప్రదేశ్‌లో సుమారు రూ.100 కోట్ల సిఎస్ఆర్ నిధులను వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిందన్నారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి గతంలో సిటీ స్కాన్ సౌకర్యం కల్పించామని, ఇప్పుడు విశ్రాంతి సదన్ నిర్మాణానికి రూ.14.67 కోట్లు వెచ్చిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆసుపత్రి అభివృద్ధికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ, ఈ భవనాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి రాష్ట్రంలోని ఏడు జిల్లాలతో పాటు తెలంగాణ, కర్ణాటక ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో పవర్ గ్రిడ్ సంస్థ ద్వారా రూ.6.50 కోట్లతో సిటీ స్కాన్ సౌకర్యం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.

జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 1956లో స్థాపించబడిన ఈ ఆసుపత్రి అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ ప్రజలకు విశేష సేవలు అందిస్తోందన్నారు. ప్రతిరోజూ తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా సుమారు 20 శాతం మంది రోగులు వస్తున్నారని తెలిపారు. వారికి వసతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో 60 సెంట్ల స్థలాన్ని కేటాయించగా, పవర్ గ్రిడ్ సంస్థ ముందుకు వచ్చి హోటల్ తరహా భవనం నిర్మాణానికి సహకరించిందన్నారు. ఆసుపత్రి ప్రస్తుతం రాష్ట్రంలో మూడో స్థానంలో ఉందని, మంత్రి టీజీ భరత్ కృషితో మొదటి స్థానానికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

సమావేశం అనంతరం పవర్ గ్రిడ్ కార్పొరేషన్ అధికారులను మంత్రి సన్మానించారు.

అలాగే స్నేహశ్రీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.6.35 లక్షల వ్యయంతో అందించిన బ్యాటరీ ఆధారిత స్ట్రెచర్ వాహనాన్ని క్యాన్సర్ ఆసుపత్రి రోగుల సేవల కోసం మంత్రి, ఎమ్మెల్యే, పవర్ గ్రిడ్ అధికారులు ప్రారంభించి ఆసుపత్రికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, పవర్ గ్రిడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దోమన్ యాదవ్, చీఫ్ జీఎం సంజీవ్ కుమార్ సింగ్, సీఎస్ఆర్ హెడ్ అఖిలేష్ పాఠక్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.








## ఆటోను వెనుక నుంచి ఢీకొన్న ద్విచక్ర వాహనం : ఇద్దరికి గాయాలు




**చౌడేపల్లి ప్రతినిధి మే 23 రిపబ్లిక్ న్యూస్**
ఒకే దిశలో వస్తూ ఆటోను వెనుక నుంచి టూవీలర్ ఢీకొనడంతో ఇద్దరికీ గాయాలైన సంఘటన శనివారం చౌడేపల్లి లో చోటుచేసుకుంది.చౌడేపల్లి పలమనేరు ప్రధాన రహదారిలో చౌడేపల్లి వైపు వస్తున్న ఆటో చిట్రెడ్డిపల్లి సమీపంలోకి రాగానే ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వెనుకనే వస్తున్న టూవీలర్ ఢీ కొన్నది.ఈ ప్రమాదంలో చౌడేపల్లికి చెందిన పాపన్న (74) సుబ్రహ్మణ్యం (70) లకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వీరిని స్థానికుల సహకారంతో చౌడేపల్లి 108 ద్వారా మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వానరం కరచి బాలికకు గాయాలు



**చౌడేపల్లి ప్రతినిధి మే 23 రిపబ్లిక్ న్యూస్**
వానరం కరిచి బాలిక గాయపడ్డ సంఘటన చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది బాధితురాలు కథనం మేరకు... పెద్దపంజాణి మండలం నాగిరెడ్డిపల్లి పంచాయతీ లింగమనయపల్లికి చెందిన శ్రావణి గ్రామస్తులతో కలిసి చౌడేపల్లి మండలం దొనపల్లికి టమాట కాయలు కోసేందుకు వచ్చింది ఈ క్రమంలో ఇంటికి బయలుదేరి వస్తుండగా ఒక వానరం ఆటోలో ఉన్న వ్యక్తులపై దాడి చేసింది. ఈ దాడిలో శ్రావణి కి గాయాలయ్యాయి గాయపడ్డ బాలికను స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం వైద్యులు పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి సిఫారసు చేశారు.

## తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కలిసిన పతి రాజు



**చౌడేపల్లి ప్రతినిధి మే 23 రిపబ్లిక్ న్యూస్** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు మాదిరాజు లక్ష్మణ రాజు( పతి రాజు ) కలిశారు. విజయవాడలోని పల్లా నివాసంలో కలసి తెలుగుదేశం పార్టీ కి కష్టపడిన నాయకులు, కార్యకర్తల సమస్యలను ప్రస్తుత పరిణామాలను ఆయనకు వివరించినట్లు పతిరాజు తెలిపారు.అంతేకాకుండా పార్టీని బలోపేతం చేసేందుకు మరింతగా కృషి చేయాలని తాము ఎల్లప్పుడూ పార్టీకి విధేయతగా ఉంటామని ఈ సందర్భంగా ఆయనకు తెలిపినట్లు పతి రాజు వివరించారు.అనంతరం పల్లా శ్రీనివాసరావుని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు హరి రాయల్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆవుల రామచంద్ర, వేలూరు సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ కర్నూలు కోసం ప్రజల భాగస్వామ్యం కీలకం

**'ఆపరేషన్ క్లీన్ స్వీప్'కు కలెక్టర్ డా. ఏ.సిరి శ్రీకారం**

**నాలుగు వారాల ప్రత్యేక పారిశుధ్య కార్యాచరణ ప్రారంభం**

**తడిపొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 23)**
కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతమైన నగరంగా తీర్చిదిద్దడంలో ప్రజల సహకారం అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ మరియు నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమాన్ని నగరంలోని వినాయక ఘాట్ వద్ద నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులు, విద్యార్థులు, స్థానిక ప్రజలతో కలిసి కలెక్టర్ కే.సీ. కెనాల్ పరిసరాల్లో శుభ్రత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాలువలో పేరుకుపోయిన చెత్తను తొలగించడం, ఒడ్డున పారిశుధ్య పనులు చేపట్టడం ద్వారా స్వచ్ఛతపై అవగాహన కల్పించారు.

కలెక్టర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రత ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా అందించడం ద్వారా వ్యర్థాల నిర్వహణను సులభతరం చేయవచ్చన్నారు. నగరంలోని 52 వార్డుల్లో సోర్స్ సెగ్రిగేషన్‌ను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు.

ప్లాస్టిక్ వ్యర్థాలు, ఈ-వేస్ట్, నిర్మాణ వ్యర్థాలు (సి & డి వేస్ట్) వంటి చెత్తను ప్రత్యేకంగా సేకరించేందుకు చర్యలు చేపడుతున్నామని, త్వరలో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ అందుబాటులోకి రానుందని వెల్లడించారు.

విద్యార్థి దశ నుంచే పరిశుభ్రతపై బాధ్యతాభావం పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. కే.సీ. కెనాల్ పరిసరాల్లో పూడికతీత పనులు, పారిశుధ్య చర్యలు నిరంతరంగా కొనసాగుతాయని తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం, అపరిశుభ్రతకు కారణమయ్యే చర్యలకు పాల్పడితే జరిమానాలు విధించడమే కాకుండా అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమం ద్వారా కర్నూలును స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. నాలుగు వారాల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు.

మొదటి వారంలో ప్రధాన రహదారులు, జంక్షన్లు, రెడ్ మరియు యెల్లో స్పాట్ల శుభ్రతపై దృష్టి సారిస్తామని, రెండో వారంలో కాలువలు, డ్రైన్లు, వీధుల పరిశుభ్రత పనులు చేపడతామని పేర్కొన్నారు. మూడో వారంలో వ్యర్థాల వర్గీకరణపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు, మార్కెట్లు మరియు వాణిజ్య ప్రాంతాల్లో ప్రత్యేక శుభ్రత చర్యలు నిర్వహిస్తామని చెప్పారు. నాలుగో వారంలో ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ, చెత్త సేకరణ వ్యవస్థ బలోపేతం, ఇంటింటికీ చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని వివరించారు.

ఈ కార్యక్రమంలో డిఎన్‌డివో భూపతిరాజు, అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎస్ఈ రమణమూర్తి, ఆర్వోలు స్వర్ణలత, వాజిద్, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ వై.వి. వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## టి.బి బాధితుల సేవలకు జాతీయ గుర్తింపు

**ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్‌కు ' జీ తెలుగు న్యూస్ హెల్త్‌కేర్ అవార్డు' -కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా బద్దే నాయక్‌కు పురస్కారం**



**హైదరాబాద్ ప్రతినిధి, మే 23,(రిపబ్లిక్ న్యూస్):**
సమాజంలో నిరుపేదలు, టి.బి వ్యాధిగ్రస్తులకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్‌కు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గౌరవం లభించింది. ప్రముఖ మీడియా సంస్థ "జీ తెలుగు న్యూస్" నిర్వహించిన హెల్త్‌కేర్ అవార్డుల కార్యక్రమంలో ట్రస్ట్‌కు ప్రత్యేక అవార్డు ప్రదానం చేశారు.ఇన్ఫినిటీ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్‌కు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందజేశారు. టి.బి బాధితుల ఆరోగ్య పరిరక్షణ, పునరావాసం, పోషకాహారం అందించడంలో ట్రస్ట్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కేంద్ర మంత్రి కొనియాడారు.ఈ సందర్భంగా తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్ల బద్దే నాయక్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు. వెనుకబడిన వర్గాల కోసం మానవతా దృక్పథంతో సేవలందించడం ఆదర్శనీయమన్నారు.

వైభవంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మల్లారెడ్డి విద్యాసంస్థల చైర్‌పర్సన్ ప్రీతి రెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

**వ్యాధిగ్రస్తులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం**

అవార్డు స్వీకరించిన అనంతరం బద్దే నాయక్ మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి జాతీయ స్థాయిలో గౌరవించడం ఆనందంగా ఉందన్నారు. టి.బి వ్యాధిగ్రస్తులకు నాణ్యమైన వైద్య సహాయం, పోషకాహారం అందిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించడమే ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను మరింతగా ముందుకు తీసుకెళ్తామని ఆశాభావం వ్యక్తపరిచారు

# నంద్యాల రైతుల ఆవేదనకు అండగా వైఎస్సార్ సిపి

## .కేంద్ర వేర్ హౌస్ వద్ద రైతులతో కలిసి ఆందోళన

### వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి ఎమ్మెల్సీ ఇషాక్ భాషా మరియు పార్టీ నాయకులు

**నంద్యాల ప్రతినిధి, మే 23(రిపబ్లిక్ న్యూస్)**
నంద్యాల కేంద్ర వేర్ హౌస్ వద్ద జొన్నల కొనుగోళ్లలో జరుగుతున్న అన్యాయానికి నిరసనగా రైతులు చేపట్టిన ఆందోళనకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతుగా నిలిచారు..కేవలం టిడిపికి సంబంధించిన రైతుల వద్ద నుంచే జొన్నలను కొనుగోలు చేస్తూ, ఇతర రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.మొదట రైతుల వద్ద జొన్నలను కొనుగోలు చేస్తామని చెప్పి, ప్రస్తుతం ట్రక్ షీట్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రైతులు మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి వేచి చూస్తున్నా అధికారులు స్పందించకపోవడంతో రైతులు ఆందోళనకు దిగారు.రైతుల సమస్య తెలుసుకున్న వెంటనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి మరియు ఎమ్మెల్సీ ఇషాక్ భాషా కేంద్ర వేర్ హౌస్ వద్దకు చేరుకుని రైతులతో కలిసి ఆందోళనలో పాల్గొన్నారు.రైతుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా



కాటసాని రామభూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ.వైఎస్సార్ సిపి ప్రభుత్వ హయాంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి రైతు వద్ద పంటను కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచామని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మాత్రం రైతుల పట్ల పక్షపాత ధోరణితో వ్యవహరిస్తూ, టిడిపి అనుకూల రైతులకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తోందని తీవ్ర స్థాయిలో విమర్శించారు.అనంతరం నంద్యాల కలెక్టర్ కార్యాలయము వెళ్లి ఏవో కి వినతిపత్రం అందజేసిన నాయకులు.జిల్లాలో జొన్న పంట పండించే రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జొన్నల కొనుగోలు ప్రక్రియ నిలిచిపోవడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రతి రైతు వద్ద జొన్నలను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ముఖ్యంగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా సుమారు 30 వేల మెట్రిక్ టన్నుల జొన్నలు కొనుగోలుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, రాజకీయ ప్రాభవంతో కొందరు రైతులకు మాత్రమే అవకాశం కల్పించడం అన్యాయమని మండిపడ్డారు. రైతులకు ట్రక్ షీట్లు ఇవ్వకుండా ఆలస్యం చేయడం వల్ల పంట నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.వెంటనే ప్రతి రైతు వద్ద జొన్న పంటను కొనుగోలు చేసి ట్రక్ షీట్లు ఇవ్వాలని, లేకపోతే రైతుల తరఫున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించిన వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి

# ముళ్ల పొదల్లో వదిలిన శిశువుకు "జైత్ర"గా కొత్త జీవితం

### ఐసీడీఎస్ చొరవతో ప్రాణాలు దక్కిన పసికందు

### బాలిక భవిష్యత్తు విజయగాథ కావాలని ఆకాంక్షించిన బాలల హక్కుల కమిషన్ సభ్యులు

**అనంతపురం సంక్షేమం, మే 23,(రిపబ్లిక్ న్యూస్):**
నవ మాసాలు మోసిన కన్నపేగు కాదనుకుంది. అప్పుడే పుట్టిన పసికందును ముళ్లపొదల్లో వదిలేసింది.



దొరికిన ఆ పసికందుకు మానవత్వంతో కొత్త జీవితాన్ని ఇచ్చారు. సమయానికి స్పందించిన ఐసీడీఎస్ సిబ్బంది ఆ ఆడ శిశువును రక్షించి అనంతపురంలోని శిశుగృహంలో సంరక్షిస్తున్నారు. ప్రస్తుతం ఆ చిన్నారి ఆరోగ్యంగా ఉండటంతో ఆమెకు "జైత్ర" అని నామకరణం చేయడం విశేషంగా మారింది. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, సభ్యురాలు కె.జి. వెంకట పద్మలత శనివారం శిశుగృహాన్ని సందర్శించి చిన్నారిని పరామర్శించారు.

ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ పుట్టిన వెంటనే ముళ్ల పొదల్లో వదిలివేయబడిన ఆ పాపను చేతుల్లోకి తీసుకున్న క్షణం హృదయం భారమైందన్నారు. అదే సమయంలో ఆమె జీవితం విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ "జైత్ర" అనే పేరు పెట్టినట్లు తెలిపారు.

ప్రతి బిడ్డ ఈ ప్రపంచానికి ఒక వరం. ఆడపిల్ల భారం కాదు ... భవిష్యత్తు. క్షణికావేశం ఒక జీవితాన్ని చీకటిలోకి నెట్టవచ్చు. కానీ మానవీయ స్పందన ఆ జీవితాన్ని వెలుగులోకి తీసుకురాగలదు అని పేర్కొన్నారు.ఐసీడీఎస్ సిబ్బంది సమయస్ఫూర్తితో స్పందించి చిన్నారిని కాపాడటాన్ని ఆయన అభినందించారు. ప్రస్తుతం శిశుగృహంలో పాపకు అవసరమైన సంరక్షణ అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ముళ్ల పొదల్లో ప్రారంభమైన ఆ చిన్నారి జీవితం ఇకపై కన్నీటి కథ కాకుండా విజయగాథగా మారాలని పలువురు ఆకాంక్షించారు.

# ఉపాధి హామీలో అవినీతి అరికట్టాలి

### డ్వామా పీడీకి వ్యవసాయ కార్మిక సంఘం వినతి

**అనంతపురం సంక్షేమం, మే 23,(రిపబ్లిక్ న్యూస్):**
ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. కేశవరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం డ్వామా పీడీ సలీం భాషాకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జూలై నుంచి అమలు చేయనున్న కొత్త విధానాల వల్ల ఉపాధి కూలీలు పని డిమాండ్ చేసే హక్కును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర



ప్రభుత్వం కూడా 40 శాతం నిధులు భరించాల్సి వస్తోందని, పనుల నిర్ణయం మాత్రం కేంద్ర ప్రభుత్వం తీసుకోవడం అన్యాయమన్నారు.ఉపాధి హామీ చట్టం గ్రామీణ పేదలకు జీవనాధారంగా నిలిచిందని, ఈ పథకం ద్వారా కోట్లాది కుటుంబాలకు ఉపాధి లభించిందన్నారు. కూలీల వేతనాలు పెరగడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమైందని పేర్కొన్నారు.ఉపాధి పనుల్లో కూలీలకు తాగునీరు, మజ్జిగ, గుడారాలు, ఫస్ట్ఎయిడ్ సదుపాయాలు కల్పించాలని చట్టంలో ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పని కోరిన 15 రోజుల్లో ఉపాధి కల్పించాల్సి ఉండగా అమలు జరగడం లేదని ఆరోపించారు. కూడేరు, విడపనకల్లు, ఉరవకొండ, అనంతపురం రూరల్, తాడిపత్రి, యల్లనూరు, పుట్లూరు, కణేకల్, బొమ్మనహాళ్, కుందుర్పి, కంబదూరు, గుంతకల్, నార్పల మండలాల్లో బోగస్ మస్టర్లు నమోదు చేస్తూ భారీగా నిధుల దోపిడీ జరుగుతోందని విమర్శించారు. పనులు చేయని వారి పేర్లతో బిల్లులు వేస్తూ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకుని నిజమైన ఉపాధి కూలీలకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి. పెద్దయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వి. సూర్యనారాయణ, పెరుగు సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆకలి తీర్చే సేవే మహాదానం

### ఆశావాది లక్ష్మీదేవి వర్ధంతి సందర్భంగా అన్నవితరణ -దశాబ్దంగా నిరుపేదలకు అండగా శిరిడి సాయి ట్రస్ట్





**అనంతపురం ప్రతినిధి, మే 23,(రిపబ్లిక్ న్యూస్):**
సేవా భావంతో పేదల ఆకలి తీర్చడాన్ని లక్ష్యంగా పెట్టుకుని శిరిడి సాయి అన్న వితరణ ట్రస్ట్ నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన కార్యక్రమం మానవత్వాన్ని చాటుతోంది. కీర్తిశేషులు ఆశావాది లక్ష్మీదేవి ఐదవ వర్ధంతి సందర్భంగా అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద శుక్రవారం ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా లక్ష్మీదేవి కుటుంబ సభ్యులు ఆశావాది జగ్గజీవన్, రాజేశ్వరరావు, లక్ష్మీనారాయణ, గంగాభవాని, భావన గీత, లోహిత్, వేద వైభవి, హర్షశ్రీ లతో పాటు న్యాయవాదులు నీలం ఆంజనేయులు, రంగనాయకులు, రామాంజనేయులు తదితరులు పాల్గొని రోగులు, వారి బంధువులు, పేదలకు స్వయంగా అన్నవితరణ చేశారు.

**ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు సేవలు ఎంతో ఉపశమనం**

ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు చెక్క సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ముందు గత పది సంవత్సరాలుగా నిరంతరంగా ఉచిత అన్నదాన సేవలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4.30 గంటల నుంచి 6 గంటల వరకు దాతల సహకారంతో అన్నవితరణ నిర్వహిస్తున్నామని చెప్పారు.

దాతలు ముందుకు రాని రోజులలో కూడా ట్రస్ట్ సభ్యులే ఖర్చులు భరిస్తూ సేవలను ఆపకుండా కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిరోజూ ఓలిగా, వడ, చిత్రాన్నం, తెల్ల అన్నం, పప్పు, అరటికాయలు వంటి ఆహార పదార్థాలను పేదలకు ఉచితంగా అందజేస్తున్నామని వివరించారు.

ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు ఈ సేవలు ఎంతో ఉపశమనంగా మారాయని పలువురు అభినందించారు. సేవా కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తున్న ట్రస్ట్ సభ్యులపై ప్రశంసలు వెల్లువెత్తాయి. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "ఆపరేషన్ క్లీన్ స్వీప్ "తో అనంతకు కొత్త రూపు

### యాక్షన్ ప్లాన్‌తో నగర పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు

### ప్రజల సహకారంతోనే స్వచ్ఛ నగరం సాధ్యం -ఎమ్మెల్యే దగ్గుపాటి, కలెక్టర్ ఆనంద్





**అనంతపురం ప్రతినిధి , మే 23,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు నెల రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నట్లు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ వెల్లడించారు. స్వచ్ఛాంధ్రస్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నగరంలో "ఆపరేషన్ క్లీన్ స్వీప్ " కార్యక్రమాన్ని ప్రారంభించారు.సూర్యనగర్ రోడ్డు, ఐదవ సర్కిల్ మస్టర్ పాయింట్, గుత్తి రోడ్డు బస్‌స్టాప్ ప్రాంతాల్లో చేపట్టిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, కలెక్టర్ స్వయంగా పాల్గొని పరిశుభ్రతా చర్యలను పరిశీలించారు. బహిరంగ మూత్ర విసర్జన ప్రాంతాల్లో శుభ్రపరిచే పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

**పరిశుభ్రతా పనుల పర్యవేక్షణకు సీసీ కెమెరాలు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు 30 రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్లు, డ్రైన్లు, మార్కెట్ ప్రాంతాలను శుభ్రంగా ఉంచేందుకు నాలుగు వారాల ప్రణాళిక రూపొందించామని చెప్పారు. ప్రతి కాలనీలో చెత్త సేకరణ సమయాలను ముందుగానే ప్రజలకు తెలియజేస్తామని, ఆ సమయానికే చెత్త అందించేలా అవగాహన కల్పిస్తామని వివరించారు.

పరిశుభ్రతా పనుల పర్యవేక్షణకు సీసీ కెమెరాలు వినియోగిస్తామని, మున్సిపల్, సచివాలయ సిబ్బందితో పాటు స్థానిక నాయకులు కూడా భాగస్వామ్యం అవుతారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలతో గత మూడు నెలల్లో నగరంలో మార్పు కనిపిస్తోందని, రానున్న రోజుల్లో మరింత స్పష్టమైన ఫలితాలు కనిపిస్తాయని ఎమ్మెల్యే తెలిపారు.

**వాహనం వచ్చిన సమయంలోనే ప్రజలు చెత్త అందించాలి**

జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతను వ్యవస్థీకృతంగా అమలు చేసేందుకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రతి కాలనీలో చెత్త సేకరణ సమయం, బాధ్యత వహించే సిబ్బంది వివరాలతో బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. జీఐఎస్ మ్యాపింగ్, కంట్రోల్





రూం ద్వారా పర్యవేక్షణ చేపడతామని వెల్లడించారు.చెత్త సేకరణకు వాహనం వచ్చిన సమయంలోనే ప్రజలు చెత్త అందించాలని, ఎక్కడైనా సిబ్బంది రాకపోతే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల సహకారం లేకుండా పరిశుభ్ర నగరం సాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ నియంత్రణ చర్యలు కూడా కఠినంగా అమలు చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జస్వంత్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవాని రవికుమార్, మున్సిపల్, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నూతన బియ్యం గోదాం ఏర్పాటు,

### రూపానందరెడ్డి.



**రైల్వే కోడూరు మే 23 రిపబ్లిక్ న్యూస్.**రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలం సి కందులవారిపల్లి గ్రామంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నూతన బియ్యం గోదాము శనివారం ప్రారంభించడం జరిగినది, ఈబియ్యం గోదామును కూడా చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కా రూపానంద రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించడం జరిగినది ఈ గోదాము చిట్వేలి పెనగలూరు రెండు మండలాలకు సంబంధించి పనిచేస్తుందని ఆయన తెలియజేశారు,అంతకు ముందు స్థానిక నాయకులు రూపానంద రెడ్డికి పుష్పగుచ్చమిచ్చి శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగినది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఐదు మండలాలు కలిపి ఒకే బియ్యం గోదాము ఉండటం వల్ల రవాణాకు చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చిందని ఈ విషయం మా దృష్టికి రావడంతో సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేయగా వారు,రాష్ట్ర పౌరసరప్రాల శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్ దృష్టికి తీసుకువెళ్లి పెనగలూరు, చిట్వేల్ మండలాలు కలిపి బియ్యం గోదామును ఏర్పాటు చేసి రవాణా చేసేందుకు వీలుగా ప్రారంభించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పరిపాలనలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల కొరకు ప్రజల సంక్షేమం కొరకు ప్రజాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ,సి కందులవారిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.





# ఘనంగా రోజ్‌గార్ మేళా

## 120 మంది యువతకు ఉద్యోగ నియామక పత్రాలు


### కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా పంపిణీ
















**అనంతపురం / గుంతకల్లు, మే 23,(రిపబ్లిక్ న్యూస్):** దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో ఒకేసారి నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో భాగంగా గుంతకల్లు రైల్వే ప్రభాత్ క్లబ్‌లో శనివారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశవ్యాప్తంగా 51 వేల మందికిపైగా యువతకు నియామక పత్రాలు అందజేస్తుండగా, గుంతకల్లులో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందించారు. కార్యక్రమంలో రైల్వే డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా, ఏడిఆర్‌ఎం బి.ఎస్. శివప్రసాద్, డివిజనల్ పర్సనల్ అధికారి హెచ్.ఎల్.ఎన్. ప్రసాద్‌తో పాటు పలువురు రైల్వే ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రోజ్‌గార్ మేళాలో నియామక పత్రాలు పొందుతున్న అభ్యర్థులను ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన సందేశాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్, అధికారులు వర్చువల్‌గా వీక్షించారు.

#### 12 లక్షల మందికి కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో నియామకాలు పూర్తి

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కల్పన, రోజ్‌గార్ మేళా భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం దేశంలోని నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తూ చేపట్టిన అతిపెద్ద కార్యక్రమం 'రోజ్‌గార్ మేళా' అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ గతంలో ప్రకటించిన విధంగా 10 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగుతోందన్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా వివిధ దఫాలుగా దాదాపు 12 లక్షల మందికి కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో నియామకాలు పూర్తి చేయడం విశేషం అని తెలిపారు. తాజాగా నేడు నిర్వహిస్తున్న కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 47 ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించి, ఒకే రోజు 51,000 మందికి పైగా యువతకు నియామక పత్రాలను గొప్ప పండుగ వాతావరణంలోఅందచేస్తున్నారని అన్నారు. నూతనంగా విధుల్లో చేరుతున్న ఉద్యోగులకు దిశానిర్దేశం చేస్తూ, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోదీ దార్శనికతను వివరిస్తూ, దేశాన్ని ముందుకు తీసుకెళ్లడానికి మరియు విధుల్లో ఉత్తమంగా రాణించడానికి పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఉద్యోగం అంటే కేవలం అధికారం కాదని, అది ప్రజలకు సేవ చేసే ఒక గొప్ప అవకాశమని, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని, అప్పుడే దేశం నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో చేరుకోగలమని వివరించారు. గత పాలనలో ఉన్న అవినీతి, పైరవీల సంస్కృతిని విడనాడి, మోదీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నియామకాల నుండి పాలన వరకు అంతా పారదర్శకంగా సాగుతోందని, దానిని ఉద్యోగులు కొనసాగించాలని కోరారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉద్యోగులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలన్నారు. ఇందుకోసం ఐగాట్ కర్మయోగి ప్లాట్‌ఫామ్‌ను వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. ఏ నిర్ణయం తీసుకున్నా, ఏ పని చేసినా 'దేశ ప్రయోజనాలే పరమావధి'గా ఉండాలని, తర్వాతే కుటుంబమని భావన ఉండాలని పేర్కొన్నారు.

#### కేంద్ర సహకారంతో పెద్ద ఎత్తున నిధులు

ఇరాన్ అమెరికా యుద్ధం నేపథ్యంలో మన దేశ ప్రధాని పిలుపు మేరకు సప్త సూత్రాలను మనం ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన ఆవశ్యకత ఉన్నదని దేశ ఉజ్వల భవిష్యత్తుకు మనం అందరం కలిసి కృషి చేయాలని పేర్కొన్నారు. సాధ్యమైన చోట్ల వర్క్ ఫ్రం హోం ను ప్రోత్సహించాలనీ, పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలనీ ప్రజా రవాణా, మెట్రో, ఈ వీ వాహనాలు ఉపయోగించాలనీ, ఒక సంవత్సరం పాటు అనవసర విదేశీ ప్రయాణాలను నివారించాలనీ, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలనీ,వంటనూనె వినియోగాన్ని తగ్గించాలనీ, రసాయన ఎరువులపై ఆధారాన్ని తగ్గించి సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలనీ, అనవసరంగా బంగారం కొనుగోళ్లు తగ్గించాలనీ దేశాన్ని సంక్షోభంలో వెళ్లకుండా సహకరించాలని కోరారు. ఇండియా - పాకిస్తాన్ యుద్ధ సమయంలో జై జవాన్... జై కిసాన్ నినాదంతో ప్రజలకు ఒక పూట ఉపవాసం ఉండాలని ఇచ్చిన పిలుపుమేరకు సత్సంకల్పానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలపై కేంద్రం ప్రత్యేక దృష్టి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కేంద్ర మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పదేళ్ల కాలంలో కేంద్రం సుమారు 12లక్షల కోట్ల రూపాయల నిధులను వివిధ పథకాలు, ప్రాజెక్టుల రూపంలో రాష్ట్రానికి కేటాయించిందనీ, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విషయానికి వస్తే, కేవలం గత రెండేళ్లలోనే రాష్ట్రంలో సుమారు 3 లక్షల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు కేంద్రం శ్రీకారం చుట్టిందన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నమైన పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్రం కట్టుబడి ఉందని, ఇందుకోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించిందని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా నూతన రాజధాని నిర్మాణం మరియు ఇతర అభివృద్ధి అవసరాల కోసం ఏపీకి 58,000 కోట్ల రూపాయల ఆర్థిక ప్యాకేజీని కేంద్రం సమకూరుస్తోందన్నారు. దక్షిణ భారత దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ అని డబుల్ ఇంజిన్ సర్కార్ కేంద్ర సహకారంతో పెద్ద ఎత్తున కేంద్ర నిధులు రాష్ట్రానికి తేవడంలో సఫలీకృతులై నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. ప్రస్తుతం జరుగుతున్న ఉద్యోగ నియామకాల్లో ఎటువంటి అవినీతి, సిఫార్సులు లేదా పైరవీలకు తావులేదని, కేవలం ప్రతిభ ఆధారంగానే నియామకాలు జరుగుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు. కొత్తగా విధుల్లో చేరే ఉద్యోగుల నైపుణ్యాన్ని పెంచడానికి ఐగాట్ కర్మయోగి అనే ఆన్‌లైన్ పోర్టల్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని, ఇందులో దాదాపు 3,600 రకాల కోర్సులు అందుబాటులో ఉన్నాయి, వీటి ద్వారా ఉద్యోగులు నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవచ్చన్నారు. చివరిగా, దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లడానికి మరియు భారత్‌ను ప్రపంచంలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగడానికి 2047 నాటికి 'వికసిత భారత్' నిర్మాణంలో ప్రతి ఉద్యోగి యువత భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. తాము ఉద్యోగంలో చేరాక సమాజాన్ని, తల్లిదండ్రులను బాధ్యతగా చూసుకోవాలని కోరారు. నరేంద్ర మోదీ గారు దేశంలోని అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని కృషి చేస్తున్నారు తద్వారా దేశం ముందుకు వెళ్తుందని నమ్మిన ప్రభుత్వమని అన్నారు.


#### ఫైనాన్షియల్ సర్వీసెస్ శాఖ సహా అనేక ప్రభుత్వ సంస్థల్లో నియామకం

ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి దార్శనిక నాయకత్వంలో జరిగిన ఈ గొప్ప ఉపాధి సృష్టి కార్యక్రమంలో భాగమవడం నిజంగా ఆనందంగా ఉందని, భారత యువత దేశ నిర్మాణంలో ఉన్న అపార సామర్థ్యాన్ని గుర్తించిన ప్రధానమంత్రి గారు 2022 అక్టోబర్ 22న రోజ్‌గార్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారనీ, ఈ రోజు 19వ రోజ్‌గార్ మేళా నిర్వహించబడుతోందనీ, ఇందులో రైల్వే మంత్రిత్వ శాఖ, పోస్టల్ శాఖ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఫైనాన్షియల్ సర్వీసెస్ శాఖ సహా అనేక ప్రభుత్వ సంస్థల్లో నియామక పత్రాలు పొందనున్నారు అని తెలిపారు. ఈ వేడుకలో సుమారు 120 మంది ప్రతిభావంతులైన యువతకు నియామక పత్రాలను అందచేయడం జరుగుతుందని, ఇందులో 93 మంది అసిస్టెంట్ లోకో పైలట్లు, 13 మంది రైల్వేలో కాంపాషనేట్ గ్రౌండ్ అపాయింట్ మెంట్లు, 9 మంది డిపార్ట్మెంట్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్, 4 మంది బ్యాంక్ ఆఫ్ బరోడా, ఒకరు సివిల్ ఏవియేషన్ శాఖలో నియామక పత్రాలు పొందనున్నారన్నారు. నియామక పత్రాలు అందుకుంటున్న ప్రతి అభ్యర్థికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అనంతరం 120 మందికి సంబంధించిన నియామక పత్రాలను కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా అభ్యర్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఉన్నతాధికారులు, సిబ్బంది, ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

---

# దేవనకొండలో రైతులకు వ్యవసాయ అధికారిణి ఉషారాణి కీలక సూచనలు

### నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలి: ఏవో ఉషారాణి



**దేవనకొండ, మే 23 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):** రైతులు నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి పంటలను సాగు చేయాలని దేవనకొండ వ్యవసాయ అధికారిణి ఉషారాణి సూచించారు. శుక్రవారం దేవనకొండ మండల కేంద్రంలో రైతులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి పొందిన లైసెన్సు కలిగిన దుకాణాలను మాత్రమే ఆశ్రయించాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసిన ప్రతి విత్తన సంచికి సంబంధించిన బిల్లులను జాగ్రత్తగా భద్ర పరచుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో విత్తనాల నాణ్యతపై ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు బిల్లులు ఉంటేనే రైతులకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందని ఆమె వివరించారు. నకిలీ విత్తనాలు, గడువు ముగిసిన విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. వ్యాపారులు నాణ్యతలేని విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గడువు ముగిసిన విత్తనాలనువిక్రయించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు. రైతులను మోసం చేసే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు విత్తన సంచులపై ఉన్న లేబుళ్లు, తయారీ తేదీ, గడువు తేదీ, మొలక శాతం వంటి వివరాలను పరిశీలించిన తరువాతే కొనుగోలు చేయాలని సూచించారు. తక్కువ ధరకు వస్తున్నాయనే కారణంతో తెలియని వ్యక్తుల వద్ద విత్తనాలు కొనుగోలు చేయవద్దని హెచ్చరించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తుగా నాణ్యమైన విత్తనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. పంటల దిగుబడి పెరగాలంటే సరైన విత్తనాల ఎంపిక చాలా ముఖ్యమని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు తరచూ విత్తన దుకాణాలను తనిఖీ చేస్తున్నారని చెప్పారు. నిబంధనలు పాటించని వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నామని వెల్లడించారు. రైతులు ఏవైనా అనుమానాస్పద విత్తనాలు గమనించిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, నాణ్యమైన విత్తనాలతోనే మంచి దిగుబడులు సాధ్యమవుతాయని ఉషారాణి తెలిపారు.

---

# భూచోరుల ఆక్రమణలో ప్రభుత్వ భూమి

### తాసిల్దార్ చర్యలు తీసుకోవాలి.



**రైల్వే కోడూరు మే 23 రిపబ్లిక్ న్యూస్.** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ప్రభుత్వ భూములు ఎక్కడ ఉన్నా వెతికి వడిసి పట్టి భూచోరులు తమ ఖాతాల్లోకి వేసుకుంటుంటే రెవిన్యూ అధికారులు ముడుపుల మత్తులో నిద్ర పోతున్నట్లు ఉన్నారని రాష్ట్ర అంబేద్కర్ సేన అధ్యక్షుడు డాక్టర్ పెంచలయ్య,రాష్ట్ర అంబేద్కర్ సేవాసమితి అధ్యక్షుడు పోలంరెడ్డి మల్లికార్జున తీవ్రంగా విమర్శించారు, మొన్న ఓబులవారిపల్లి మండలం చిన్నఓరంపాడు రెవెన్యూ పంచాయతీలో భూ ఆక్రమణ, నిన్న వై కోట పంచాయతీ తిరుగుడు పల్లె గ్రామ పొలాల్లో భూ ఆక్రమణ నేడు పెనగలూరు మండలం అనంతంపల్లి రెవిన్యూ పరిధిలోని చక్రంపేట గ్రామ పరిసరాల్లోని ఎగువపల్లె దళితవాడ దగ్గర్లోఉన్నా దళితుల భూముల నడి మధ్యన ఉన్న ప్రభుత్వ బంజర భూమిని రాజుపాలెం గ్రామానికి చెందిన కొందరు అగ్రకులాల వారు ఆక్రమించుకొని భారీ యంత్రాలు జెసిబి, డోజర్ సహాయంతో చదును చేయడం జరిగినది, ఇంత జరుగుతుంటే రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడంలో విఫలం, ఆ ప్రభుత్వ భూమిలో ఎగువపల్లె దళితవాడకు చెందిన కొందరు గొర్రెలు మేకలు మేపుకొని ఆ భూములో గుడిసెలు వేసుకుని అక్కడే ఉన్నారు వారిని తరిమి వేసి ఆ భూమిని మాజీ అని రాజుపాలెం కు చెందిన కొందరు ఆక్రమించుకోవడం జరిగినది ఎక్కడ విలువైన భూములు కనిపించిన అక్కడ గద్దల్ల వాలిపోతూ ఆక్రమించుకుంటుంటే రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని, పెనగలూరు మండలం రాజుపాలెం అగ్రకుల గ్రామస్తులుకొందరు ఆక్రమించుకున్న ఆ ప్రభుత్వ భూమిలో కొందరు దళితులు మేకలు గొర్రెలు మేపుకొని అక్కడే గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని, ఎగువపల్లె దళితులకు సంబంధించిన కొందరికి ఆ ప్రభుత్వ బంజరు భూమికి చుట్టుపక్కల భూములు ఉన్నాయని ఆ గ్రామంలో సెంటు భూమి లేని నిరుపేదలు చాలా మంది ఉన్నారని ఇల్లు లేని నిరుపేదలు చాలామంది ఉన్నారని ప్రభుత్వం ఆ బంజరు భూమిని స్వాధీనం చేసుకుని చక్రం పేట ఎగువపల్లి దళితవాడలో వ్యవసాయ భూమి పక్క గృహం లేనివారు చాలామంది పేదల ఉన్నారని,భూమి, ఇల్లు, లేని వారిని గుర్తించి ఆ బంజరు భూముల్లో వారికి పక్కా గృహాలు వ్యవసాయ భూమి మంజూరు చేసి వారి అభివృద్ధికి పాటుపడాలని సంఘం నాయకులు కోరుతున్నామన్నారు ఆక్రమణకు గురైన బంజరు భూమిని రెవెన్యూ అధికారులు పరిశీలించి స్వాధీనం చేసుకొని పేదలకు పంచవలసిందిగా కోరుతున్నామన్నారు లేనియెడల ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని వారు రెవెన్యూ అధికారులను హెచ్చరించారు

## 39వ వార్డులో మాజీ కౌన్సిలర్
# వడ్డే శీను మృతి



**నంద్యాల మే 23- (రిపబ్లిక్ న్యూస్) :**
పట్టణంలోని 39వ వార్డు మాజీ కౌన్సిలర్ వడ్డే శ్రీను శనివారం కన్నుమూశారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రజా సేవలో ముందుండే శ్రీను మృతి నంద్యాలలో విషాదాన్ని నింపింది.వడ్డే శ్రీను ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ కృషి చేస్తూ మంచి నాయకుడిగా గుర్తింపు పొందారు. ఆయన సేవలను స్థానిక ప్రజలు స్మరించుకుంటున్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పలువురు ప్రజాప్రతినిధులు, అభిమానులు నివాళులర్పించారు. సంజీవ్ నగర్ లోని సత్యసాయి కళ్యాణమండపం స్వగృహం వద్ద ఆదివారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుమారుడు వడ్డే మనోజ్ తెలిపారు

# ఇంధన పొదుపుకు జిల్లా అధికారుల సమిష్టి ప్రయాణం

**"వన్ మంత్ - ఫోర్ విజిట్"లో బస్సుల వినియోగంతో వినూత్న సందేశం**

**ప్రజల్లో ఇంధన పొదుపుపై అవగాహన పెంపే లక్ష్యం : కలెక్టర్ రాజకుమారి గణియా**





**నంద్యాల బ్యూరో, మే 23 (రిపబ్లిక్ న్యూస్):** ఇంధన పొదుపు చర్యల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమాన్ని ఆదర్శవంతంగా అమలు చేస్తూ జిల్లా అధికారులు సమిష్టిగా బస్సుల్లో ప్రయాణించడం ద్వారా వినూత్న సందేశాన్ని ప్రజలకు అందించారు. శనివారం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, వివిధ శాఖల జిల్లా అధికారులు నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ ఆవరణ నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో ప్రయాణించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు ప్రతి ఒక్కరిలో ఇంధన పొదుపుపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రజలకు సందేశం ఇచ్చే ముందు అధికారులే ఆచరణలో చూపించాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా, డివిజనల్, నియోజకవర్గ మరియు మండల స్థాయి అధికారులు తమ తమ వ్యక్తిగత వాహనాలలో కాకుండా, సమిష్టిగా మూడు బస్సుల్లో ప్రయాణించేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. ఇకపై "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమం కింద ఏ నియోజకవర్గానికి వెళ్లినా ఇదే విధానాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సంయుక్త తనిఖీలు, సమావేశాలు లేదా పర్యటనల సందర్భాల్లో పలువురు అధికారులు విడివిడిగా వాహనాలు వినియోగించకుండా ఒకే వాహనంలో ప్రయాణించడం ద్వారా ఇంధన వినియోగాన్ని గణనీయంగా తగ్గించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ చర్యల ద్వారా ప్రజల్లో కూడా ఇంధన పొదుపుపై మరింత అవగాహన పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అవసరమైతే తప్ప అనవసర ప్రయాణాలను తగ్గించాలని, ముఖ్యంగా సెలవు దినాల్లో వాహనాల వినియోగాన్ని పరిమితం చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరూ అవసరమైన మేరకే ఇంధనాన్ని వినియోగిస్తూ వృథా ఖర్చులను తగ్గించుకునే దిశగా ముందుకు రావాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# 30 రోజుల్లో పెండింగ్ గోదాముల నిర్మాణం పూర్తి చేయాలి

**రైతులకు మెరుగైన నిల్వ సదుపాయాల కల్పనకు శాఖల సమన్వయంతో చర్యలు**

**జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్**





**నంద్యాల బ్యూరో, మే 23 (రిపబ్లిక్ న్యూస్):** వ్యవసాయ మౌలిక వసతుల నిధి పథకం కింద జిల్లాలో నిర్మాణంలో ఉన్న మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్ గోదాముల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ సహకార అధికారులను ఆదేశించారు. శనివారం జేసీ ఛాంబర్ లో గోదాముల పురోగతిపై జిల్లా స్థాయి అమలు కమిటీ 9వ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ మాట్లాడుతూ, నిర్మాణంలో ఉన్న మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్ గోదాముల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు గోదాముల నిర్మాణ పనులను 30 రోజులలోగా పూర్తి చేసి సంబంధిత సహకార సంఘాలకు అప్పగించాలని మార్కెటింగ్ శాఖ డిఇని ఆదేశించారు. అలాగే పెండింగ్ బిల్లులను త్వరితగతిన చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణం పూర్తయి ఇంకా అప్పగించని గోదాములకు సంబంధించిన పనులను పూర్తి చేసి, నివేదికలను 15 రోజులలోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పూర్తి అయిన గోదాములకు రహదారులు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. పథకం అమలులో భాగంగా సంబంధిత శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి, రైతులకు మెరుగైన నిల్వ సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జేసీ ఆదేశించారు. ఈ సమావేశంలో కమిటీ కన్వీనర్, జిల్లా సహకార అధికారి ఎన్. రామాంజనేయులు, జిల్లా పరిషత్ డెప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, డీసీసీబీ అధికారులు, నాబార్డ్ ప్రతినిధులు, వ్యవసాయ మార్కెటింగ్, ఉద్యాన, విద్యుత్ శాఖల అధికారులు సంబంధిత పిఎసిఎస్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి ట్రాక్టర్ నడిపిన వ్యక్తికి 20 రోజులు జైలు శిక్ష

**సబ్ ఇన్స్పెక్టర్ భూపాలుడు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ**

**రోడ్డు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు ఎస్ఐ హెచ్చరిక**




**నంద్యాల క్రైం, మే 23, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ, విసిబుల్ పోలీసింగ్ విస్తృతంగా నిర్వహించాలన్న జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు నందివర్గం సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) భూపాలుడు గారు పలుకూరు గ్రామంలోని చల్ల మద్దిలేటి ఆఫీస్ సమీపంలో శనివారం ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో బనగానపల్లె మండలం, పలుకూరు గ్రామానికి చెందిన తలారి రమేష్ అనే వ్యక్తి మద్యం సేవించి ప్రమాదకరంగా ట్రాక్టర్ నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. అతనికి బ్రీత్ అనలైజర్ పరీక్ష నిర్వహించగా, మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు నిర్ధారణ కావడం జరిగింది.దీంతో పోలీసులు సదరు ముద్దాయిపై కేసు నమోదు చేసి, బనగానపల్లె కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన గౌరవ న్యాయస్థానం ముద్దాయికి 20 రోజులు శిక్ష ఖరారు చేసింది. ఈ సందర్భంగా నందివర్గం సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేసినట్లు అవుతుందని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

# కులగణన సర్వేను ఖచ్చితత్వంతో నిర్వహించాలి

**బీసీ రిజర్వేషన్లపై సమగ్ర వివరాలు సేకరించాలి**

**గ్రామసభల్లో సర్వే వివరాల ప్రదర్శనకు ఏర్పాట్లు**

**బీసీ సంఘాల నుంచి వినతులు స్వీకరించిన డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా**




**నంద్యాల బ్యూరో,మే 23 (రిపబ్లిక్ న్యూస్):**
గ్రామీణ, పట్టణ ప్రాంత స్థానిక సంస్థలలో కులగణన సర్వేను ఖచ్చితత్వంతో నిర్వహించాలని డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో స్థానిక సంస్థల రిజర్వేషన్లపై అధ్యయనం నిర్వహిస్తున్న నేపథ్యంలో... బీసీ సంఘాల నాయకుల నుంచి వినతిపత్రాలను డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా, ఐఏఎస్ (రిటైర్డ్) స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, డెడికేటెడ్ కమిషన్ కార్యదర్శి డి.సి.ఎస్. రాజు, జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ ఇన్‌చార్జి అధికారి చింతామణి, జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన జరుగుతున్న నేపథ్యంలో జిల్లాలోని బీసీ జనాభాకు సంబంధించిన ఖచ్చితమైన వివరాలను సేకరించాలని అధికారులను సూచించారు. సర్వే ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించి విశ్వసనీయమైన డేటాను సిద్ధం చేయాలన్నారు. కులగణన ఆధారంగానే భవిష్యత్తులో ప్రభుత్వ పథకాల రూపకల్పనకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా 2021 స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో గ్రామ పంచాయతీలు సహా వివిధ స్థాయిల్లో జరిగిన ఎన్నికల్లో వెనుకబడిన వర్గాలకు ఎన్ని స్థానాలు రిజర్వ్ చేయబడ్డాయి, వాటిలో ఎన్ని భర్తీ అయ్యాయి, అలాగే అన్‌రిజర్వ్డ్ కేటగిరీల్లో బీసీలు ఎంతమంది ఎన్నికయ్యారు అనే వివరాలను సమగ్రంగా సేకరించాలని సూచించారు. కులగణనకు సంబంధించిన డేటా మైగ్రేషన్ విజయవంతంగా పూర్తయిందని అధికారులు తెలియజేయగా, సర్వే ప్రక్రియను అత్యంత ఖచ్చితత్వం మరియు విశ్వసనీయతతో నిర్వహించాలని కమిషన్ ఛైర్మన్ ఆదేశించారు. సర్వే ప్రక్రియ పూర్తయిన అనంతరం వచ్చే వారం రోజుల్లో సూపర్ చెక్ నిర్వహించి, తనిఖీ నివేదికలను సిద్ధం చేసి జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని అధికారులను సూచించారు. వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో బీసీ కులాల కవరేజ్ ఎలా ఉందన్న అంశంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే విద్యాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి వివిధ కులాలకు చెందిన విద్యార్థుల నమోదు వివరాలు (ఎన్‌రోల్‌మెంట్) సేకరించాలని సూచించారు. సర్వేకు సంబంధించిన వివరాలను త్వరలో గ్రామసభల్లో ప్రదర్శించి ప్రజల ధృవీకరణకు ఉంచనున్నట్లు తెలిపారు. పేర్లు, విద్యార్హతలు లేదా ఇతర వివరాల్లో పొరపాట్లు ఉంటే వాటిని సవరించుకునే అవకాశం కల్పించి అభ్యంతరాలను స్వీకరించాలని సూచించారు. కోర్టు మార్గదర్శకాల ప్రకారం ఈ ప్రక్రియ తప్పనిసరిగా చేపట్టాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయిలో ఎస్‌జీఎస్‌డీ శాఖ ద్వారా అవసరమైన సమాచారాన్ని సేకరించి జిల్లాలకు పంపనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలోని బీసీ కుల సంఘాల నాయకుల నుంచి వినతులు స్వీకరించేందుకు డెడికేటెడ్ కమిషన్ ఛైర్మన్ జిల్లాకు రావడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**డెడికేటెడ్ కమిషన్‌కు అందిన వినతులు**

రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన వర్గాల జాబితాలో వాల్మీకులు మొదటి స్థానంలో ఉన్నారని, వారిని ఎస్టీ లేదా ఎస్సీ జాబితాలో చేర్చాలని జాతీయ వాల్మీకి ఐక్య పోరాట సమితి నాయకులు కమిషన్ ఛైర్మన్‌కు వినతి పత్రం సమర్పించారు. బీసీ రిజర్వేషన్ శాతం పెంచడం ద్వారా రాజకీయంగా కూడా అభివృద్ధి చెందే అవకాశం కల్పించాలని కోరారు. జిల్లాలో వడ్డెర బాతి సుమారు రెండు లక్షల జనాభా ఉన్నప్పటికీ రాజకీయంగా వెనుకబాటుతనంలో ఉన్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ నంద్యాల జిల్లా వడ్డెర సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఆధునిక పరిశ్రమలు, యంత్రాల వినియోగం పెరగడంతో విశ్వబ్రాహ్మణులకు చెందిన సంప్రదాయ చేతివృత్తులు క్షీణిస్తున్నాయని, కుటుంబ పోషణతో పాటు చేతివృత్తుల సంరక్షణ కోసం ఉపాధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలు మరియు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ప్రాధాన్యం కల్పించాలని కోరుతూ నంద్యాల పట్టణ విశ్వబ్రాహ్మణ (భక్తజన) సేవా సంఘం నాయకులు కమిషన్ ఛైర్మన్‌కు వినతి పత్రం సమర్పించారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేదు

**"వన్ మంత్ - ఫోర్ విజిట్"లో వచ్చిన ప్రతి పిటిషన్‌పై వేగవంతమైన చర్యలు**

**బాధ్యతారాహిత్యానికి కఠిన చర్యలు తప్పవు**

**ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, మౌలిక సదుపాయాల సమస్యలపై ప్రత్యేక దృష్టి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో,మే 23 (రిపబ్లిక్ న్యూస్):**
ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రజల నుండి నేరుగా వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి స్వీకరించిన వినతులు, ఫిర్యాదులపై అధికారులు వేగవంతంగా స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రెండో వారం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు. గత వారం స్వీకరించిన 586 పిటిషన్లను అదే రోజు స్కాన్ చేసి సంబంధిత అధికారులకు పంపించి, వాటిపై సమగ్రంగా సమీక్ష నిర్వహించామని తెలిపారు. దాదాపు అన్ని పిటిషన్లపై ఫీల్డ్ స్థాయిలో పరిశీలనలు పూర్తయ్యాయని, పెండింగ్‌లో ఉన్న వాటిని ఈ వారంలోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వారం కూడా 500కు పైగా వినతులు స్వీకరించామని, వాటిలో ఇళ్ల స్థలాలు, పెన్షన్లు, రహదారులు, కల్వర్టులు, బ్రిడ్జిలు, హౌసింగ్ బిల్లులు, సదరం సర్టిఫికెట్లు, రెవెన్యూ సంబంధిత సమస్యలు అధికంగా ఉన్నాయని పేర్కొన్నారు. 'హౌసింగ్ ఫర్ ఆల్' పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. ఇటీవల విడుదలైన మెమో ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 1.5 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 1 సెంట్ స్థలాన్ని లేఅవుట్లలో స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్న అర్హులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పట్టాలు అందజేయాలని తహసిల్దార్లకు సూచించారు. కొత్తగా వచ్చే ప్రతి దరఖాస్తును సచివాలయాల ద్వారా స్వీకరించి అర్హతను నిర్ధారించిన తర్వాత మాత్రమే పరిష్కార ప్రక్రియ పూర్తి చేయాలని, "సచివాలయంలో దరఖాస్తు పెట్టుకోండి" అంటూ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. "సైట్ ఓపెన్ కాలేదు", "తర్వాత పెడతాం" వంటి కారణాలతో దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తప్పుగా మార్క్ అయిన పిటిషన్లను సంబంధిత అధికారులకు ఫార్వర్డ్ చేసే అవకాశం ఉన్నప్పటికీ, నిర్లక్ష్యంగా రిజెక్ట్ చేసే చర్యలు సహించబోమన్నారు. గతంలో కొన్ని బాధ్యతారాహిత్యపు






సమాధానాలు తన దృష్టికి వచ్చాయని, ఇకపై ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఫైనాన్షియల్ అంశాలకు సంబంధించిన పిటిషన్లను సంబంధిత జిల్లా అధికారుల ద్వారా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని, అవసరమైన నిధులను ఎన్‌ఆర్‌ఈజీఎస్, డీఎంఎఫ్ లేదా శాఖల నిధుల ద్వారా సమకూర్చే అంశాన్ని స్పష్టంగా పేర్కొనాలని కలెక్టర్ సూచించారు. నిధులు అందుబాటులో లేని పక్షంలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపే అంశాన్ని కూడా నివేదికల్లో స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. కేవలం అంచనాలు సిద్ధం చేసి ఫైళ్లను పంపడం వల్ల ప్రయోజనం లేదని, సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలను సమగ్రంగా తెలియజేయాలని వాటర్ రిసోర్సెస్ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పట్ల బాధ్యతతో, చిత్తశుద్ధితో వ్యవహరించాలని, అసంబద్ధమైన సమాధానాలు అంగీకరించబోమని స్పష్టం చేశారు. కోర్టు వ్యవహారాలు లేదా చట్టపరమైన అంశాలకు సంబంధించిన కేసుల్లోనూ ప్రజలకు సమయానుకూల సమాచారం అందించి నమ్మకం కల్పించాలని సూచించారు. ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ, గత వారం నిర్వహించిన స్పందన కార్యక్రమం వల్ల ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని నాలుగు వారాలకే పరిమితం చేయకుండా నిరంతరం కొనసాగిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. కేవలం ఫైళ్లను ఒక శాఖ నుండి మరో శాఖకు పంపించడం కాకుండా పనులు పూర్తయ్యేలా అధికారులు బాధ్యత వహించాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో వివిధ శాఖల పనితీరుపై సమీక్షలు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో గృహ నిర్మాణ బిల్లులకు సంబంధించి రూ.49 కోట్ల మేర పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారని, ఇలాంటి ఆర్థిక సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులతో చర్చించి నిధుల విడుదలకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ సహా అన్ని శాఖల అధికారులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు.

**ప్రత్యేక పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన వినతులు**

దొర్నిపాడు మండలం రామచంద్రపురం–ఫాంపల్లి గ్రామానికి చెందిన రాళ్లబండి హరికృష్ణ తన సర్వే నంబర్ 476/1/2లోని సుమారు 3.60 సెంట్ల వ్యవసాయ భూమి కేసీ కాలువలో పేరుకుపోయిన పూడిక కారణంగా ప్రభావితమైందని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. కాలువ పూడిక తొలగించి నష్టాన్ని అంచనా వేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామానికి చెందిన కాల్వ సుబ్బమ్మ కుటుంబ ఆర్థిక పరిస్థితిని వివరించి జీవనోపాధికి వితంతు పింఛన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి అందజేశారు.

ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ నిర్మాణం, క్రీడా మైదానం అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతూ వినతిపత్రం సమర్పించారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com